# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 30, ఆగష్టు 2024 | 16 పేజీలు






## ఎన్ఎస్ఆర్ ఆసుపత్రిలో దారుణం

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త

కాలుకు ఫ్రాక్చర్ అవ్వడంతో ఎన్ఎస్ఆర్ హాస్పిటల్లో హరిప్రసాద్ అనే పేషంట్‌ని అడ్మిట్ చేసిన తరువాత సర్జనీ ఫెయిల్ అవ్వడంతో అదే కాలుకి మరలా సర్జరీ చేయడం వల్ల ఆ సర్జరీ కూడా ఫెయిల్ అవ్వడం వల్లే చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు.

16లో.. ఠాగూర్ సినిమా సీన్ తలపించేలా ఎన్ఎస్ఆర్ నిర్వాకం

# గ్రామాలకు గండం




2లో..

- ఊళ్ళ నడుమ అక్రమ మైనింగ్
- భారీ బ్లాస్టింగులతో భయాందోళనలు
- అక్రమానికి అండగా నిలిచిన నాటి మంత్రులు
- రాజకీయ వత్తిడులతో అడ్డగోలు అనుమతులు
- క్వారీలోకి అధికారులు రాకుండా నిషేధాజ్ఞలు
- చేష్టలుడిగి చూస్తున్న ఉన్నతాధికారులు

ప్రభాతవార్త నెక్కొండ: పిల్లిగుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలాడిందట.. ఇలా ఉంది ఈ క్వారీ యజమాని తీరు.. నాటి మాజీ మంత్రుల అండదండలతో ఆఘమేఘాల మీద అక్రమ మైనింగ్‌కు అనుమతులు పొందిన సదరు యజమాని ఇప్పటికి తన దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. అధికారులకు సైతం తన మైనింగ్ సామ్రాజ్యంలోకి అడుగుపెట్టే అవకాశం లేదంటూ నిషేదాజ్ఞలు పెట్టి మరీ అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారు. క్వారీలో భారీ పేలుళ్లు సమీప గ్రామాలకు గండంగా మారినా ఉన్నతాధికారులు చేష్టలుడిగి చూస్తుండటం ప్రజలపాలిట శాపంగా మారింది. సంబంధిత మైనింగ్‌కు గతంలో ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని స్థానిక అధికారులు సైతం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఇక్కడి ప్రమాద పరిస్థితులకు అద్దంపడుతోంది.

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోంది. గ్రామానికి అనుకొని ఏర్పాటు చేసిన గ్రానైట్ పరిశ్రమతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సీతారామ గ్రానైట్ కంపెనీ ఏర్పాటుకు గనులశాఖ పలు నిబంధనలు ఏర్పాటు చేసింది. అందులో గ్రానైట్ కంపెనీకి (క్వారీ) సుమారు 2కి.మీల పరిధిలో ఎలాంటి నివాస ప్రాంతాలు ఉండరాదు. దీనికి తోడు పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లరాదు. కానీ ఇక్కడ ఏర్పాటు చేసిన కంపెనీకి 100 మీటర్ల పరిధిలోని పలు గ్రామాలు,తండాలు ఆనుకొని ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఓ మంత్రికి సన్నిహితులుగా ఉన్న వ్యక్తులు క్వారీ ఏర్పాటు చేశారు.

## జిల్లా విద్యుత్ కేంద్రం ఏర్పాటులో జాప్యమెందుకు ?



2లో..

## మహోన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన నేలపై అడుగుపెట్టడం అదృష్టం




చేనేత ఉత్పత్తి ఒకవస్త్రం కాదు పోరాటాన్ని ప్రతిబింబించే చరిత్ర
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఎందరో కళాకారులు, కవులు, రచయితలు ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తులు జన్మనిచ్చిన ఈ నేలపై అడుగుపెట్టడం అదృష్టం అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్ తోపాటు అదనపు కలెక్టర్లు శాలువాలు కప్పి పూలమొక్కలతో ...

# జిల్లా విద్యుత్ కేంద్రం ఏర్పాటులో జాప్యమెందుకు ?

## సరిపడా సిబ్బంది లేక ఇబ్బందుల్లో వినియోగదారులు

## 16 జిల్లాలకు ఎస్.ఈ కార్యాలయాలు ఉన్నప్పుడు

## ములుగు జిల్లాకు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు

## ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు లో సీఎండీ చొరవ చూపాలి

**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** నిరుపేద గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్న ములుగు జిల్లాలో విద్యుత్‌శాఖకు జిల్లా ఎస్ఈ కార్యాలయం లేకపోవడంతో పాటు విద్యుత్ శాఖలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో జిల్లాలోని వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ములుగు రెవెన్యూ డివిజన్‌ను కలుపుకొని భూపాలపల్లి జిల్లా ఏర్పాటు జరిగింది. దీనితో ఎస్.ఈ కార్యాలయం భూపాలపల్లి లో ఏర్పాటు జరిగింది. ఫిబ్రవరి 2019 వ సంవత్సరంలో భూపాలపల్లి నుండి ములుగు జిల్లా ఏర్పాటు జరిగింది. అయినప్పటికీ జిల్లా కేంద్రంలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు జరుగలేదు. ఇక అప్పటి నుండి ఒక జిల్లాకు చెందిన సిబ్బంది రెండు జిల్లాలకు పనిచేస్తుంది. ములుగు జిల్లా ఏర్పాటు జరిగి ఐదేళ్ల కావస్తున్నా ఇంత వరకు విద్యుత్ ఎస్ఈ కార్యాలయం మంజూరు కాలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎంత మొత్తుకున్నా జిల్లా విద్యుత్ కార్యాలయం ఏర్పాటు చేయలేదు. కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలోనైనా మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ పెడితే జిల్లా ఎస్.ఈ కార్యాలయం అయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యుత్ అధికారులు అంటున్నారు. ములుగులో ఎస్.ఈ కార్యాలయం లేకపోవడంతో ఏ చిన్న పని ఉన్నా జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ అధికారులు, సిబ్బంది విలువైన సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోతూ భూపాలపల్లి జిల్లా కు వెళ్లాల్సి వస్తుంది. అయినా కొన్ని సందర్భాల్లో పనులు కాకుంటే మరుసటి పోవడం తో తీవ్ర ఆర్థికంగా నష్టపోతున్నారు. ములుగు జిల్లా ఏర్పాటు జరిగాక ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ స్టాఫ్ మొత్తం 99 ఆర్టిజన్స్ ఉండాల్సి ఉండగా, కేవలం 71 మంది మాత్రమే ఉన్నట్లు తెలిసింది. జిల్లాలో సబ్ స్టేషన్స్ మొత్తం 31 ఉండగా, ప్రొవెన్షియల్ స్టాఫ్ ఈఆర్ఓ ములుగు 13 మంది, ఈఆర్ఓ ఏటూరునాగారం 08 మంది డీఈఈ ములుగు 14 మంది విత్ ఆర్టిజన్స్ కలిసి 35 మంది ఉన్నారు. ములుగు జిల్లాలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏడీఈ) ఆఫీసులు 3 ఒకటి నూగూరు వెంకటాపురం, రెండవది ఏటూరునాగారం, మూడవది ములుగు ఉన్నాయి. అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) ఆఫీసులు 10 1, ములుగు, 2 వెంకటాపూర్, 3 మల్లంపల్లి, 4 పస్రా, 5 తాడ్వాయి, 6 కన్నాయిగూడెం, 7 ఏటూరునాగారం, 8 మంగపేట, వాజేడు, 10 నూగూరు, వెంకటాపురం ఉన్నాయి. ఇంకా కావాల్సి నవి ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, తాడ్వాయిలో కొత్త సబ్ డివిజన్, కొత్త సెక్షన్ ఆఫీసులు 1 మేడారం, 2 రాజీపేట, జాంగాలపల్లి, ఎలుబాకల్లో మంజూరు కావాల్సి ఉంది. ఒక సబ్ స్టేషన్ కి 4 ఆపరేటర్లు (ఆర్టిజన్స్), ఒక వాచ్ మెన్ ఉండాలి. జిల్లాలో మొత్తం 31 సబ్ స్టేషన్లు ఉండగా 124 మంది ఆపరేటర్లు ఉండాలి. కానీ 71 మంది మాత్రమే ఉన్నారు. 31 మంది వాచ్‌మెన్‌లకు గాను ముగ్గురే ఉన్నారు. 28 మంది వాచ్‌మెన్ లోటు ఉంది. గత నాలుగు సంవత్సరాల క్రితం నుండి ఎన్‌జీ ఎన్‌పిడిసీఎల్ పరిధిలో పదోన్నతులు లేవు. ఒక వర్గం ఆర్ఓఆర్ పద్ధతిలో మెరిట్ కమ్ సీనియారిటీ పద్ధతిలో మరొక వర్గం మెరిట్ కమ్ సీనియారిటీ పద్ధతిలో ప్రమోషన్స్ పద్ధతిలో ప్రమోషన్స్ ఇవ్వాలని, పరస్పరం ఇరు వర్గాలు కోర్టుకు వెళ్లారు. విద్యుత్ ఉద్యోగులంతా ప్రమోషన్స్ లేక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనారు. దీనితో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చొరవ తో సిఎండీ వరుణ్ రెడ్డి చాకచక్యంగా వారం రోజుల్లో ప్రమోషన్స్ ప్రక్రియ ముగించారు. దీనితో రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ప్రమోషన్స్ కారణంగా ములుగులో ఉన్న జెఎల్ఎంలు పదోన్నతులు పొందుట వలన ములుగు జిల్లాలో లైన్‌మెన్‌లు కొరత ఏర్పడింది. ములుగు జిల్లాకు ఒక సెక్షన్ కు 10 మంది చొప్పున 100 మంది జెఎల్ఎంలను రిక్రూట్ చేస్తేనే వినియోగదారులకు మెరుగైన సేవలిందించగలుగుతారు. ములుగు జిల్లా బైఫరికేషన్ జరిగి 5 సంవత్సరాలు అయింది. అప్పుడు ప్రతి సెక్షన్‌కు ఒక ఫోర్‌మెన్/సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఉండే విధంగా నిర్ణయించారు. దరదృష్టవశాత్తు పస్రా, వాజేడు, వెంకటాపురం నూగూరు ఈ మూడు సెక్షన్స్‌కు ఇవ్వలేదు. వాటికి కూడా కేటాయించాల్సి ఉండగా ఎందుకో బ్రేక్ పడిింది. అన్ని రంగాల్లో వెనుకబడిన ములుగు ఏజెన్సీ జిల్లాకు కార్యాలయం సాంక్షన్ ఇవ్వడం అధికారులకు ఇష్టం లేదా ?ఇంకా ఏదైనా కారణాలు ఉన్నాయా ? తెలియరావాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎన్‌పిడిసీఎల్ పరిధిలో 17 జిల్లాలు ఉన్నాయి. 16 జిల్లాలకు జిల్లా సూపరింటెండింగ్ కార్యాలయాలు ఉన్నాయి. ఒక్క ములుగు జిల్లా కు మాత్రమే ఎస్.ఈ కార్యాలయం మంజూరుకు నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ గద్దె దిగి కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ములుగు జిల్లా మంత్రి డా. సీతక్క ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన వ్యక్తిగా కొనసాగుతుంది, మంత్రి సీతక్క తలుచుకొని ములుగు జిల్లాకు విద్యుత్ కార్యాలయం మంజూరు చేయించి ప్రజలకు మెరుగైన సేవలందించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ములుగు జిల్లాలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటుచేయక సమ్మక్క సారలమ్మ తల్లులను అవమానించినట్లు పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క చొరవ తీసుకొని సీఎండీని ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటుకు ఆదేశించాలని, ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు చేసి స్టాఫ్ ను బైఫరికేషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్రింది స్థాయి ఉద్యోగుల నియామకాలపై మంత్రి సీతక్క దృష్టి పెట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు. గత వారం రోజుల క్రితం ఎన్‌జీఎన్‌పీడీసీఎల్ పరిధిలో 2300 మందికి ప్రమోషన్స్ ఇచ్చారు. అయినా తక్కువ సిబ్బంది ఉన్నా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి వినియోగదారులకు ఎలాంటి అవస్థలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ములుగు జిల్లా ఆవిర్భావం జరిగిన తరువాత పోలీసు శాఖకు ఎస్పీ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖను ఏర్పరిచి డి.ఎం అండ్ హెచ్.ఓ ను నియమించారు. ఇలా అనేక శాఖలకు చెందిన జిల్లా కార్యాలయాలు ఏర్పరిచి అధికారులను నియమించారు. అయితే విద్యుత్ శాఖకు సంబంధించి జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయక ఎస్.ఈ ని నియమించకపోవడం బొహెచ్‌పిఎల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీరింగ్ ములుగు జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఒక్కడే ఎస్ఈ కావడం తో పనులు సకాలంలో కాకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. భౌగోళికంగా అత్యధిక విస్తీర్ణం కలిగి, అపారమైన అటవీ సంపద కలిగి, సుమారు 3 లక్షల పై చిలుకు 2011 జానాభా లెక్కల ప్రకారం జానాభా కలిగిన ములుగు జిల్లాను చిన్న చూపు చూస్తు విద్యుత్ ఎస్.ఈ కార్యాలయాన్ని ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడం, మేనేజ్‌మెంట్ యొక్క పూర్తి వైఫల్యంగా పలువురు భావిస్తున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ములుగు జిల్లాలో జరుగుతుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం అధిక మొత్తంలో ఖర్చు అవుతుంది. జాతర సమయంలో విద్యుత్ సిబ్బంది 24 గంటలు నిరంతరం కష్టపడి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా పనిచేస్తున్నారు. ఇలాంటి పేరున్న ములుగు జిల్లాలో విద్యుత్ జిల్లా కార్యాలయం లేకపోవడం విడ్డూరంగా ఉంది. ములుగు జిల్లా ఏర్పడి సుమారు ఐదేళ్ల కాలం కావస్తున్న ఇంత వరకు ములుగు జిల్లా విద్యుత్ కార్యాలయం ఏర్పాటుకు నోచుకోకపోవడం బాధాకరంగా ఉంది. జిల్లా మంత్రి అయిన డా. సీతక్క చొరవ చూపి ములుగు జిల్లా కేంద్రంలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# మహోన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన నేలపై అడుగుపెట్టడం అదృష్టం

మొదటి పేజీ తరువాయి

సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించి జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై వివిధ శాఖలజిల్లా అధికారులు,జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ ఈసందర్భాన్ని జీవితకాలం జ్ఞాపకముంచుకుంటానని, ఎందరో కళాకారులు, కవులు, రచయితలు, ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టం అన్నారు. సమాజ పరివర్తన, రూపకకర్తలు, విధి విధాన రూపకర్తలు, ఒకే వేదికపై ఇరువైపులా ఆసీనులై ఉండటం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ఈరెండు వర్గాలు భుజం భుజం కలిపి పనిచేసినప్పుడే గొప్ప మార్పుని మనం చూడగలమని తెలిపారు. చేనేత కార్మికులు ప్రదర్శించిన చీరలపై ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ చేనేత ఉత్పత్తి కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి తన పరిపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే చరిత్ర అని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ దయాగ్నస్టిక్ హబ్‌ను అభినందిస్తూ ఇటువంటి వసతుల కల్పన ద్వారా ప్రజలపై ఆర్థికభారం తగ్గుతుందని, అదేసమయంలో హబ్‌లో పాథాలజిస్టులను నియమించి నివేదికలను ధ్రువీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించడానికి చెట్ల పెంపకంపట్ల తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోని అతిపెద్ద కార్యక్రమం ఒకటైన స్వచ్ఛభారత్‌లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యమైందని, అదే క్రమంలో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గొప్ప విజయాలను అందుకోవచ్చని తెలిపారు. జిల్లాలో గడిపిన కొద్దిసమయం తనకెంతో మధురానుభూతిని అందించిందని తెలిపారు. ఇక్కడి ప్రజల ప్రేమ, ఆప్యాయతలను, అధికారుల ఆతిథ్యాన్ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, ప్రఖ్యాతిగాంచిన జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమై మాట్లాడారు. వారి కళలు, సాహిత్యం గురించి గవర్నర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన వివిధ శాఖల స్టాళ్లను గవర్నర్ సందర్శించి పరిశీలించారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు, కవులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.



# గ్రామాలకు గండం

మొదటి పేజీ తరువాయి

దీంతో మంత్రి అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా క్వారీకి అనుమతులు వచ్చాయి. గ్రానైట్ తవ్వకాలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పర్యావరణానికి ముప్పు వాటిల్లితోంది. అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన క్వారీని నిలిపివేయాలని పలువురు కోరుతున్నారు.

### ఆదాయానికి భారీగా గండి

రెడ్లవాడ శివారులో ఏర్పాటు చేసిన క్వారీ ఏర్పాటుకు ప్రభుత్వంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. గ్రామంలో క్వారీ ఏర్పాటుకు సర్వేనెంబరు 530లోని 7ఎకరాల పట్టా భూమిని లీజుకు తీసుకున్నారు. దీంతో ప్రభుత్వభూమికి ఎక్కువ మొత్తంలో ట్యాక్స్ చెల్లించాల్సి వస్తోందని భావించిన నిర్వాహకులు ఏడు ఎకరాల భూమిని ప్రైవేటు భూమిగా చూపి అనుమతులు పొందారు. ప్రస్తుతం పట్టాభూమిగా చూపిన భూమి అసైన్‌మెంట్ భూమిగా ప్రభుత్వ రికార్డుల్లో చూపిస్తోంది. దీంతో 7 ఎకరాలకు చెల్లించాల్సిన ట్యాక్స్‌ను ఎగ్గొడుతున్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన ట్యాక్స్‌ను పట్టా భూమిగా చూపి తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఉలిక్కిపడుతున్న పల్లెలు

గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన క్వారీతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పేలుళ్ల సమయంలో చాలా గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళన గురవుతున్నారు. రోడ్డుకు ఆనుకొని క్వారీ ఏర్పాటు చేయడంతో బ్లాస్టింగ్ సమయాల్లో పలు వాహనాలను రోడ్డుపై గంటల తరబడి నిలిపివేస్తున్నారు. బ్లాస్టింగ్ సమయంలో వచ్చే దుమ్ము, ధూళితో ప్రజలు ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. పంటలు నాశనమవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించిన తండా వాసులు

అక్రమ మైనింగ్ ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ పలు తండాలకు చెందిన వ్యక్తులు ఇటీవల గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్దంగా ఉన్న క్వారీని తొలగించాలని కోరుతూ అక్రమంగా ఏర్పాటు చేసిన క్వారీకి సంబంధించిన పత్రాలు కూడా జత చేసి తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నెక్కొండ తహశీల్దార్, మైన్స్ శాఖ ఏడి విచారణకు వెళ్లగా క్వారీ నిర్వాహకులు అధికారులను క్వారీలోకి అనుమతించలేదని సమాచారం. దీంతో అధికారులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, తండా వాసులను విచారించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేశారు.

### అనుమతుల రద్దు కోరుతూ నివేదిక

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం విచారణ చేపట్టిన తహశీల్దార్‌కు విచారణకు వెళ్లిన సమయంలో క్వారీలోకి అనుమతించలేదు. ఆయనతో పాటుగా మైన్స్‌శాఖ ఏడీను కూడా అనుమతించలేదు. గ్రామస్తులతో వివరాలు సేకరించిన అధికారులు క్వారీ ఏర్పాటుకు జారీ చేసిన అనుమతులను రద్దు చేయాలని కోరుతూ తమ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.



# బస్వాపూర్‌లో అర్ధరాత్రి దొంగల బీభత్సం..

## -రూ.లక్ష నగదు, నాలుగున్నర తులాల బంగారం అపహరణ!

## -సంఘటన స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ కిషన్, డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి

*కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బస్వాపూర్ గ్రామంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. అర్ధరాత్రి సుమారు 2గంటల ప్రాంతంలో టోల్‌ప్లాజా దగ్గర ఓకిరాణా దుకాణంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి కత్తితో బెదిరించి, గాయం చేసి నాలుగున్నర తులాల బంగారం, రూ.1లక్ష నగదుతో పాటు బజాజ్ ప్లాటీనం ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈవిషయమై కాటారం సిఐ నాగార్జున రావు 4బృందాలతో విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం, సీసీఎస్ వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. అదనపు ఎస్పీ



బోనాల కిషన్, కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా, టవర్ డంప్ ఆధారంగా విచారణ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. కావున మండల ప్రజలు ఎవరూ కూడా భయభ్రాంతులకు గురికాకుండా, చుట్టుపక్కల ఎవరైనా వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వారితో పాటు కాటారం ఎస్సై మ్యాక అభినవ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగాధిపతిగా సదాశివ్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 29 ప్రభాతవార్త :*



ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగాధిపతిగా డా.కర్రె సదాశివ్ ని నియమించినట్లు ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు నియామక పత్రం తనకార్యాలయంలో సదాశివ కు అందచేశారు. సంవత్సరం కాలం ఈ పదవిలో కొన సాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్లారమేష్, సహాయక రిజిస్ట్రార్అశోక్ బాబు, తెలుగు అధ్యాపకులు చిర్ర రాజు, మామిడి లింగయ్య, చింతం ప్రవీన్‌కుమార్, డా.నాగయ్య, సతీష్ పాల్గొన్నారు.

## నిందితునిపై కేసు నమోదు రిమాండ్‌కు తరలింపు

*కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో 5రోజుల క్రితం జరిగిన పెండ్లి భరత్‌లో జరిగిన సంఘటనను మనసులో పెట్టుకొని బెదిరించి, భయాందోళనకు గురి చేసిన విషయమై కాటారంకు చెందిన పులిచేరు సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కాటారం గ్రామానికి చెందిన గంట శ్రావణ్ అనే నిందితునిపై కేసు నమోదు చేసుకొని రిమాండ్ చేసి కోర్టు ఆదేశాల మేరకు పరకాల సబ్‌జైలుకు తరలించడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. కావున ఎవరైనా ఇలాంటి సంఘటనలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్సై అభినవ్ హెచ్చరించారు.

## పేకాట శిబిరాలపై పోలీసుల దాడులు..

### -9మందిపై కేసు నమోదు : రూ.32వందలు స్వాధీనం

*చిట్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామ శివారు పల్లె ప్రకృతి వనంలో పేకాట ఆడుతున్న స్థావరాలపై గురువారం స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు జరిపారు. పేకాట ఆడుతున్న 9మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎండి రఫీ, ఎండి అకిం పాషా, వనం తిరుపతి, దేవునూరి నరేష్, సాదా రాకేష్, పప్పు సురేష్, కలికోట లక్ష్మణ్, జెట్టి కుమార్‌లు సేకాట ఆడుతుండగా సమాచారం మేరకు దాడులు జరిపినట్లు చెప్పారు. వారి వద్ద నుండి రూ.32వందల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## గణేష్ ఉత్సవ మండపాలకు అనుమతులు తప్పనిసరి

### - ఎస్ఐ సతీష్

*బచ్చన్నపేట, ఆగష్టు 29 ప్రభాతవార్త :*



గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్థానిక ఎస్ఐ సతీష్ అన్నారు. రోడ్లపై లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24గంటలు అందుబాటులో ఉండాలని, మండపం వద్ద ఉండే వలంటీర్ల పేర్లను ఒక పుస్తకంలో నమోదు చేయాలని, మండపాలను గాలి, వానకు పోకుండా పకడ్బందీగా నిర్మించాలని, మండపంలో ఎలాంటి మండేపదార్థాలు, టాపాసులు ఉంచకూడదని తెలిపారు. మండపం పక్కన ఒక డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచాలని, మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటుచేసుకోవాలని, డీజేలకు అనుమతి లేదన్నారు. మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన సంఘ వ్యతిరేక పనులకు అడ్డాగా ఉపయోగించరాదని తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీలు అమర్చుకోవాలని, ఏదైనా అత్యవసరమైతే డయల్ 100కు లేదా స్థానికపోలీసులకు సమాచారం అందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 29 ప్రభాతవార్త :*

కేయూలో వివిధ విభాగాలలో రెగ్యులర్ బడ్జెట్ సాంక్షన్ అగైనెస్ట్ వెకెంట్ పోస్టులలో 16పీరియళ్ల వర్క్‌లోడ్‌తో పనిచేసునతన్న పార్ట్‌టైం అధ్యాపకులకు ప్రమోషన్ ఇచ్చి కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా.వై.రాంబాబు జనరల్‌సెక్రటరీ డా.నరేందర్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.దేవోజి నాయక్ యూనివర్సిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాల నుంచి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకు ఎలాంటి వేతన బెనిఫిట్ జరగలేదని, జీవో నంబర్ 11 అనేది 2018లో ఇచ్చినా ఇప్పటివరకు పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయలేదని, కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని వివిధ రూపాల్లో ఉద్యమించినప్పటికీ ప్రభుత్వ అనుమతి కావాలనే సాకుతో యూనివర్సిటీ అధికారులు కన్వర్షన్ చేయకుండా పార్ట్‌టైం అధ్యాపకులకు అన్యాయం చేశారని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వమే బడ్జెట్ సాంక్షన్ పోస్టులకు బడ్జె ఇస్తుంటే యూనివర్సిటీ అధికారులు ఎందుకు కన్వర్షన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రెగ్యులర్ పోస్టులలో పనిచేస్తున్న పార్ట్‌టైం



అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని విశ్వవిద్యాలయ అధికారులకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్‌కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ తిరునాహరి శేషు, డా.ఎర్రబొజ్జు రమేష్, డా.రవీందర్‌రెడ్డి, డా.నవీన్, డా.ప్రశాంత్, డా.డి.బాలకృష్ణ, డా.బక్కి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ నిర్మాణాల పర్యవేక్షణ

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 29 ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ 2012-13వ సంవత్సరంలో మంజూరు చేసిన రెండు హాస్టళ్ల నిర్మాణాలను ఆ సంస్థ అధికారిణిలు ఇద్దరు పర్యవేక్షించారు. క్యాంపస్‌లోని సావిత్రిబాయి పూలే హాస్టల్, జగ్జీవన్‌రామ్ హాస్టల్‌ను కామెన్ మెస్‌ను పరిశీలించారు. వసతులు, సమస్యల గురించి విద్యార్థినిలతో చర్చించారు. అనంతరం రిజిస్ట్రార్ చాంబర్‌లో సమావేశం అయ్యి దీనికి సంబంధించిన నిధులు, వాటి ఖర్చుల వివరాలు, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల సంఖ్య, ఇతర మౌళిక వసతుల గురించి చర్చించారు. దీనికి సంబంధించిన నివేదికను మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ సమర్పిస్తారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, వసతి గృహ సంచాలకులు డా.రాధిక, డా.స్వప్న, డా.లక్ష్మీ, డా.సిహెచ్.రాజ్‌కుమార్, డా.సూర్యనారాయణ ఉన్నారు.

## విద్యార్థి జీవితంలో క్రీడలు అంతర్భాగం కావాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 29 ప్రభాతవార్త :*

విద్యార్థి జీవితంలో క్రీడలు అంతర్భాగం కావాలి అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలో స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువతకు క్రీడలపై ఆసక్తి తగ్గిందని, శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఆరోగ్యం కూడా అవసరం అన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎటిబిటి ప్రసాద్, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవిత జైలు నుంచి రావడం ఆనందాయకం న్యాయం గెలిచింది

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి :*



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల రాజు మీడియాతో మా ట్లాడుతూ .. జాగృతి జాతీయ అధ్యక్షురాలు కవితను లిక్కర్ కేసులో కేంద్ర ప్రభుత్వం తివారీ జైల్లో ఐదు నెలల పాటు జైల్లో వేయడం దుర్మార్గమైన చర్య అని రాజకీయ కక్ష ధోరణి అని అంబాల రాజు, జాగృతి మండల అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్ అన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని న్యాయం వైపు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. జాగృతి జాతీయ అధ్యక్షురాలిగా ఇలా జరగడం ప్రజలు జీర్ణించుకోవడంలేదని అన్నారు.

# కేజీబివిలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**-తెలుగు భాష గొప్పతనంపై సందేశాన్నిచ్చిన ప్రిన్సిపాల్ సునీత**

**-అలరించిన విద్యార్థినీల నృత్యాలు, ఉపన్యాసాలు**

*కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త*



తెలుగు భాషా దినోత్సం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని కస్తురిభా గాంధీ బాలికల విద్యాలయంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ముందుగా గిడుగు రామమూర్తి పంతులు ధ్యాన్ చంద్ చిత్రపటాలకి ప్రిన్సిపాల్ చల్ల సునీత పూలమాలలతో అలంకరించి గౌరవ వందనాలు చేశారు. ప్రిన్సిపాల్ చల్ల సునీత రచించిన తెలుగు దినోత్సవం క్రీడా దినోత్సవం గూర్చిన 5పాటలను, పద్యాలను విద్యార్థినీలు ఆలపించి, నృత్యాలు, ఉపన్యాసాలను నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయినీ కవిత, వ్యాయామ ఉపాధ్యాయినీ రాజేశ్వరిలు పాటలు పాడారు. కూరగాయాలతో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవంని అందంగా అలంకరించారు. ఆటవస్తువులను మధ్యలో పెట్టి విద్యార్థినీలు చుట్టూ చేరి ఆటలకు సంబంధించిన ఉయ్యాల పాటలు పాడారు. ఇతర భాషా పదాలు పాడినట్లు తెలిపారు. ఇతర భాషా పదాలు వాడకుండా అందరూ అచ్చమైన తెలుగు భాషలో మాట్లాడడం జరిగింది. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ చల్ల సునీత ప్రసంగిస్తూ విద్యార్థులకు తెలుగు భాషా గొప్పతనం గురించి, క్రీడల యొక్క ఆవశ్యకత గురించి తన అమూల్య సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయురాలు కవిత, సరిత, వ్యాయామ ఉపాధ్యాయినీ రాజేశ్వరి, అరుణ, విజయ, శ్రీలత, నళిని, రాజమణి, లక్ష్మీ, స్వప్న, మణిమాల, శిరీష, సుజాత, ఏఎన్ఎం లక్ష్మీ, క్రాఫ్ట్ లక్ష్మీ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సభ్యత్వ నమోదు

**-బిజేపి జిల్లా సభ్యత్వ కన్వీనర్ జన్నే మొగిలి**

*మొగుళ్లపల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త*



పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని బిజేపి చంద్రాయణ గుట్ట ప్రభారి జిల్లా సభ్యత్వ కన్వీనర్ జన్నే మొగిలి అన్నారు. గురువారం మండలకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం అయ్యేలా చేపట్టాల్సిన చర్యలపై నాయకులకు సూచనలు చేశారు. మండల పార్టీ సభ్యత్వ కన్వీనర్‌గా మోరే వేణుగోపాల్ రెడ్డి, కో-కన్వీర్‌గా బండారి శ్రీనివాస్, పెండ్లి మల్లారెడ్డితో పాటు 5గ్రామాలకు ఒక ఇంచార్జ్‌ని నియమించడం జరిగిందని తెలిపారు. పార్టీని పటిష్ఠ పరిచి రానున్న స్థానిక సంస్థల్లో మెజారిటీ సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పీటీసీ, ఎంపిపి, పిఏసిఎస్ డైరెక్టర్స్ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బిజేపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, కుమ్మరి సారయ్య, పోతుగంటి సాయిల్, బిజేపి ఓబిసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమలాపురం సాంభశివరావు, వేముల రాజయ్య, బిజేపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య, బండారు రవీందర్, రత్న శైలేందర్, బండారి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పులి వెంకట్ రెడ్డి, రాస భిక్షపతి, అరికాంతపు కృష్ణారెడ్డి, సమోజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం, ఉపాధి అందించడంలో సింగరేణి సంస్థ విఫలం

**-కొండంపల్లి గ్రామాన్ని తరలించి న్యాయం చేయాలి**

**-ఓసీ-3 ముందు భూనిర్వాసితులు, గ్రామస్థుల ఆందోళన**

*గణపురం, ఆగష్టు 29, ప్రభాతవార్త*



గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ పిల్లలకు ఉపాధి ఉద్యోగాలు వస్తాయని భవిష్యత్తుకు భరోసా ఉంటుందన్న ఆశతో తమ విలువైన పంట పొలాలను సింగరేణి యాజమాన్యానికి అందిస్తే తమను, తమ పిల్లల భవిష్యత్తును అందకారం చేస్తున్నారని కొండంపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కొండంపల్లి గ్రామాన్ని త్వరితగతిన తరలించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలంలోని ధర్మరావుపేట రెవెన్యూ గ్రామ శివారు ఓసీ-3 వద్ద గ్రామస్థులు, భూనిర్వాసితులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సింగరేణి యాజమాన్యం తమ భూములను స్వాధీనం చేసుకునే ముందు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ రోజువారీగా బొగ్గు ఉత్పత్తి సాధనలో చేపడుతున్న బాంబు బ్లాస్టింగ్ వల్ల తమ ఇండ్లపై మట్టి పెళ్లలు పడుతూ, బొగ్గు మంటలు చెలరేగుతూ విషవాయువులు వ్యాపిస్తుండడంతో చిన్నపిల్లల నుండి పెద్ద వయస్సున్న వారు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నారని వారు తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న గ్రామస్థులందరి వ్యవసాయ భూములు తీసుకుని తమ గ్రామాన్ని తరలిస్తామంటూ 8నెలలు దాటినా తమకు కేటాయిస్తామన్న ఆర్‌అండ్ఆర్ ప్యాకేజిని ఇంతరవకు అభివృద్ధి పనులు చేయలేదని, ఇప్పటికైనా గ్రామాన్ని తక్షణమే తరలించాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ భూమికి రూ.25లక్షలు ధర నిర్ణయించి నష్టపరిహారం రైతులకు వెంటనే అందివ్వాలని, కొండంపల్లి గ్రామానికి సంబంధించిన పంట భూములకు గని కార్యక్రమాల వల్ల జరిగిన పంట నష్టానికి నష్ట పరిహారం వెంటనే ఇవ్వాలని, మిగిలిపోయిన వ్యవసాయ భూమి, పనికిరాని భూములకు వెంటనే డిఎన్ ప్రకటించి నష్ట పరిహారం అందివ్వాలని కొండంపల్లి గ్రామంలోని నిరుద్యోగ యువతకు, దళిత ఆడబిడ్డలకు ఉపాధి కల్పించాలని, భూనిర్వాసిత రైతు కుటుంబాలకు ఆరోగ్య భద్రత హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ ముందు నుండే వాహనంలో భూపాలపల్లి జిఎం వెళ్లారని, కనీసం తమతో మాట్లాడకుండా అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో విధులు నిర్వహించిన జిఎంలు ఇలా వ్యవహరించలేదని వారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, సింగరేణి జిఎం వచ్చి అధికారికంగా వ్రాతపూర్వకంగా రాసి ఇస్తేనే ధర్నా విరమిస్తామని గ్రామస్థులు ముక్తకంఠంతో నినాదాలు చేస్తు ధర్నా నిర్వహించారు. దీంతో ధర్నా స్థలానికి స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ చేరుకొని భూనిర్వాసిత రైతులతో చర్చించి వారం రోజుల్లోపు సమస్యను పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, ధర్నా విరమించాలని కోరారు. నిర్వాసిత రైతులు మాట్లాడుతూ..తాము ధర్నాలు చేయడం సంస్థను ఇబ్బంది పెట్టడం కోసం కాదని, తమ భూములను సింగరేణి యాజమాన్యానికి అందించామని కాబట్టి తమ భూముల పరిహారం చెల్లించాలని ధర్నా చేస్తున్నామని, మీరు విధించిన గడువులోపు సమస్యలు పరిష్కారం కాకపోతే మళ్లీ ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు సహకరించాలని కోరుతూ ధర్నా విరమించారు. కార్యక్రమంలో కొండంపల్లి భూనిర్వాసిత రైతులు మోతె కర్ణాకర్ రెడ్డి, దాసరి లక్ష్మయ్య, వంగ రవి, సుంకరి రాజు, మాధవరెడ్డి, జగ్గారెడ్డి, చిత్తారి దేవేందర్, కుమారస్వామి, దాసరి అజిత్, విజయ, ఎడ్ల యాకుబ్, యాక లక్ష్మీ, ఓదమ్మ, పసునూటి సుబద్ర, సుంకరి సలేందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎడ్ల ఎల్లయ్య, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, సుధాకర్, కంసమ్మ, రమ, నిర్మల, సరోజన, భద్రమ్మ, శంకర్, సునీత, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

### శ్రీపాదకాలనీలో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం

*మహాముత్తారం, ఆగష్టు 29, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీపాదకాలనీలో గురువారం వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి ఎన్.సందీప్ తెలిపారు. వైద్య శిభిరంలో 42మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రక్త పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.సందీప్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ రాజకుమారి, సూపర్‌వైజర్ హేమలత, హెల్త్‌అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎం రజిత, ఆశావర్కర్‌లు సరిత, శైలజ, సునీత తదితరులు పాల్గొన్నారు.

### పరిశుభ్రత పాటించినప్పుడే వ్యాధులు ధరి చేరవు

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-అంకుషాపూర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం**

*కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త*



పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే వ్యాధులకు దూరంగా ఉంటారని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. గురువారం కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. శిభిరంలో ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఇంటింటికి జ్వర పరీక్షలను నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మలేరియా, టైఫాయిడ్, చికెన్ గూన్యా, డెంగ్యూ, కలరా వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రతలు పాటించినప్పుడే ఇలాంటి వ్యాధులు రావని తెలియజేశారు. ఇంటి లోపల నీటిగుంటలు లేకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరి బొండాలు, పాత టైర్లు లేకుండా చూసుకోవాలని లేకపోతే వీటిలో దోమలు నిల్వ ఉండి అభివృద్ధి చెందుతాయని, కావున అవి లేకుండా చూసుకోవాలని తెలిపారు. వారానికి రెండు రోజులు మంగళ, శుక్రవారాలు డ్రైడే ఫ్రైడే పాటించి, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. అందుకుగాను దోమతెరలు, జెట్ బిల్లలు వాడాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య విస్తరణాధికారి తిరుపతి రెడ్డి, హెల్త్‌అసిస్టెంట్ టి.సమ్మయ్య, లక్ష్మీ, ఏఎన్ఎం రజిత, లక్ష్మీ, ఆశాలు పాల్గొన్నారు.

### రూ.2లక్షల ఎల్‌ఓసీ అందజేత..

*పలిమెల(కాటారం), ఆగష్టు 29, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని పలిమెల మండలకేంద్రానికి చెందిన దందేర సత్యంకు రూ.2లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేసి ఇప్పించినట్లు తెలిపారు. గురువారం నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే ఖర్చుల నిమిత్తం దందేర సత్యంకు రూ.2లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి ఆసుపత్రికి సహాయకులు హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సత్యం కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల జాబితాను రూపొందించాలి

**-ఎన్నికల సిబ్బందిని గుర్తించాలి**

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త: గ్రామ పంచాయతీల వారిగా ఓటర్, పోలింగ్ స్టేషన్ల జాబితాను రూపొందించాలని స్టేట్ ఎలక్షన్ కమీషనర్ ప్రార్థసారథి ఆదేశించారు. గ్రామపంచాయతీల వారిగా ఓటర్ల పోలింగ్ కేంద్రాల జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్ అదనపు కలెక్టర్లు డీపీవోలతో హైదరాబాద్ నుంచి స్టేట్ ఎలక్షన్ కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనికి మాడ్యుల్ అందని, దాని ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఓటర్ జాబితా తయారీ, మ్యాపింగ్ పనులు చేసేందుకు ప్రతి మండలంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్, ఇంటర్నెట్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో కావాల్సిన అధికారులు, సిబ్బంది ఉన్నారో లేదో తెలుసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో గ్రామపంచాయతీలు 208 ఉండగా, మొత్తం మెర్జింగ్ ప్రక్రియ 85 శాతం పూర్తి అయ్యిందని, మిగతా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన ఓటర్ జాబితాకు అనుగుణంగా గ్రామాల వారిగా సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3,73,900 మంది ఉన్నారని వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఆర్డీవోలు, వెంకటేష్, నారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

## గవర్నర్‌కు గౌరవ వందనం తెలిపిన అధికారులు

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:



వరంగల్, హనుమకొండ జిల్లాల పర్యటన ముగించుకొని జనగామ జిల్లా పర్యటనకు వెళ్తుండగా వరంగల్ ఎన్ఐటి అతిథి గృహం వద్ద రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డా. సత్యశారద, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో పోలీసులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు గౌరవ వందనం సమర్పించారు. పోలీసుల గౌరవ వందన సమర్పన అనంతరం బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు కలెక్టర్లు, పోలీస్ కమీషనర్, ఇతర ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, వెంకటరెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డా. కే. నారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిలువ నీడ లేదు కూర్చొను జాగలేదు

**-ఇది జిల్లాలో అతి పెద్ద సిటీ అయినా హనుమకొండ పట్టణ నడిబొడ్డున ఉన్న చౌరస్తాలో ఆర్టీసి బస్‌స్టాప్ పరిస్థితి**

ప్రభాతవార్త- బాలసముద్రం:




నిత్యం వందలాది బస్సులు హనుమకొండ అమృత టాకీస్ వద్ద గల చౌరస్తా బస్టాప్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఆగేందుకు గతంలో ఒక బస్ షెల్టర్ ఉండేది కానీ కొంత మంది స్థానిక నాయకుల ద్వారా ఆ బస్సు షెల్టర్‌ను తొలగించినట్లు తెలుస్తోంది. ఇక్కడ ప్రతి రోజు ఈ చౌరస్తా నుండి నర్సంపేట తొర్రూరు, ఖమ్మం, పరకాల, భూపాలపల్లి కాళేశ్వరం, ములుగు, ఏటూరునాగారం, మంగపేట, భద్రాచలంతో పాటు లోకల్ సిటీ బస్సులు ఇక్కడి నుండి వరంగల్‌కు వెళ్తాయి. ఇక్కడ ప్రయాణికులు ఎండకు ఎండి వర్షానికి తడిసి చలికి వణుకుతున్న కూడా నిలువ నీడ లేక కూర్చొను జాగలేక బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. ముఖ్యంగా ఈ ప్రాంతం వరంగల్ నగరపాల సంస్థలో ఉన్నటువంటి అతిపెద్ద ఆర్టీసి ప్రయాణ ప్రాంగణం ఇక్కడ నుండి ఇతర ప్రంతాలకు ప్రతి రోజు వేలాది మంది ప్రయాణికులు ఇక్కడ నుండి ప్రయాణం చేస్తారు. కానీ బస్సులు సమయానికి రాకపోతే నిలువ నీడ లేక కూర్చునే జాగలేక ఇబ్బందులు గురవుతున్నారు. ఇంత పెద్ద సిటీలో కనీసం ఒక చిన్న బస్సు షెల్టర్ లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని, కొంత మంది ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, కూడా అధికారులు, లేదా స్వచ్ఛంద సంస్థలు ఇక్కడ షెల్టర్ ఏర్పాటు చేయాలని లేదా స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి: హనుమకొండ 52వ డివిజన్ రాంనగర్(బంజారా కాలని)లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. లంబాడి సోదరుల పండుగల్లో అతి ప్రత్యేకమైన తీజ్ వేడుకల పుణ్యఫలం ద్వారా మంచి జరగాలని సోదర సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కాలనిలో ఏమైనా సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకు రావాలని తక్షణమే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## అసెంబ్లీ స్పీకర్‌కు సన్మానం చేసిన జన్ను నరసయ్య

పర్వతగిరి, ఆగస్టు 29,ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని మినిస్టర్ కోటర్స్‌లో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌ని గురువారం అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జన్ను నరసయ్యతో పాటు వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయాలి

**-తహసీల్దార్ సుభాషిని**

శాయంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలో వచ్చే నెల 5వ తేదిలోగా ఓటర్ల జాబితా సవరణ పనులను పూర్తి చేయాలని తహసీల్దార్ సుభాషిని అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటురుగా నమోదు చేయించాలన్నారు. మృతి చెందిన వారిని, ఎక్కువ సార్లు నమోదైన ఓటర్లను తొలగించాలన్నారు. సవరణ అనంతరం రిజిస్టర్‌లో నమోదు చేసి యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. బిఎల్‌వో విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఇమామ్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి, శరత్‌కుమార్, అచ్చారావు, రమేష్, శైలజ, సత్యం, బీఎల్వోలు పాల్గొన్నారు.

## పరికిరాల భూమయ్యకు ఘన నివాళ్లు

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

శాయంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



పరికిరాల భూమయ్య ప్రథమ వర్ధంతి విగ్రహావిష్కరణ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని అన్నారు. జిల్లాల విభజన సమయంలో శాయంపేట మండలం వరంగల్ జిల్లాలోనే ఉండాలనే తమ పోరాటంలో భూమయ్య పాలుపంచుకొని చురుకుగా వ్యవహరించారని గుర్తు చేసుకున్నారు. అతి సాధారణమైన జీవితం గడిపి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. మండల చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, రంగు బాబు, మారపల్లి రవీందర్, రాజు, రాజేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బాష ఆవశ్యకతపై అరసం వక్తృత్వ పోటీ

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:



అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో తెలుగు బాషా దినోత్సవం సందర్భంగా తొమ్మిదవ తరగతి నుండి పీజీ విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు బాష ఆవశ్యకత అనే అంశంపై వక్తృత్వ పోటీ ప్రభుత్వ బిఈడీ కళాశాల లష్కర్ బజార్ హనుమకొండలో జిల్లా అసరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్‌నారాయణ నిర్వహించారు. అనంతరం బహుమతీ ప్రధానోత్సవ సభకు అధ్యక్షత వహించిన జిల్లా అసరం అధ్యక్షులు బూర బిక్షపతి మాట్లాడుతూ తేనెలొలుకు బాష తెలుగు బాష అని తెలుగు బాష ఆవశ్యకతను బాషోద్యమానికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవ్వ విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూశాయంపేటలో పోచమ్మతల్లి బోనాలకు హాజరైన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:



ప్రతి సంవత్సరం శ్రావణ మాసం చివరి గురువారం రోజున ఎంతో వైభవంగా నిర్వహించే 31వ డివిజన్ న్యూశాయంపేట పోచమ్మతల్లి బోనాల జాతరలో సతీసమేతంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-నీలిమ దంపతులు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా న్యూశాయంపేట కేంద్రం నుంచి కొబ్బరికాయ కొట్టి అమ్మవారి రథాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం చివరి గురువారం రోజున ఎంతో వైభవంగా నిర్వహించే 31వ డివిజన్ న్యూశాయంపేట పోచమ్మతల్లి బోనాల జాతరలో సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందేలా చూస్తాను హామీ ఇచ్చిన తహసీల్దార్ లక్ష్మిరాజయ్య

*ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ఆగష్టు 29, ప్రభాతవార్త :*



పేదవాడి సొంత ఇంటి కళ కళగానే మిగిలి పోయేలా ఉంది. ఇల్లు లేని ఎంతో మంది గ్రామీణలు గూడెల్లోని గుడిసెల్లో తల దాచుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చిరుతపల్లి గ్రామానికి చెందిన అట్టం కృష్ణమూర్తి ఇల్లు గురువారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో గాలి రావడంతో కుప్పకూలి నేలమట్టం అయింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కొర్స నర్సింహమూర్తి తహసీల్దార్ లక్ష్మి రాజయ్య హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితుడు అట్టం కృష్ణమూర్తి భార్య ముత్తమ్మను ప్రమాదం గురించి అడగగా రాత్రి నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో ఇంట్లో నుండి చిన్న చిన్న శబ్దాలు వచ్చాయి అని తెలిపారు. దీనితో భయపడి బయటకు పరుగులు తీశామని అన్నారు. ఇంతలో ఇల్లు మొత్తం కూలి నేలమట్టం అయిందని తెలియజేశారు. ఇంట్లో ఉన్న సామానులు అన్ని ధ్వసం అయినట్లు తెలిపారు. మాకు న్యాయం చేయాలని బాధితులు తహసీల్దార్‌ని కోరారు. ముప్పైఏళ్ల క్రితం కట్టుకున్న ఇల్లుకావడంతో రాత్రి వీచిన గాలికి కూలిందని అన్నారు. గతంలో అడవి నుండి కట్టెలు తెచ్చుకొని ఇల్లు కట్టుకునే వాళ్ళం అన్నారు. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి లేక పోవడంతో ఏళ్లతరబడి పాత ఇంట్లోనే ఉంటున్నాం అన్నారు. ఇల్లు కట్టుకోవడానికి అడవికి వెళ్తే అటవీ శాఖా అధికారులు కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన మాకు ఇల్లు ఇవ్వడం లేదన్నారు. ఉన్న ఇల్లు కూలి పోవడంతో ఎక్కడ తల దాచుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందని వృద్ధ దంపతులు ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధులం కావడంతో ఇంకో ఇల్లు కట్టుకునే ఆర్థిక శక్తి లేదని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని వేడుకున్నారు. తహసీల్దార్ లక్ష్మి రాజయ్య బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా అని అన్నారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటా అని బాధితులకు హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న చౌకదుకాణం నుండి బాధితులకు పది కేజీల బియ్యం ఇవ్వాలని డీలర్ సొడి తిరుపతిని ఆదేశించారు.

# మంద క్రిష్ణ మాదిగను కలిసిన చిందు హక్కుల పోరాట సమితి



*ములుగు, ఆగష్టు 29, ప్రభాతవార్త :*

చిందు హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గజవెల్లి గణపతి, రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి పరమేస్ గడ్డం చిరంజీవి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిల్లిట్ల దాసు రాష్ట్ర నాయకులు చిరంజీవి తదితరులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి చిదు జాతి పక్షాన పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగ సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడిన మా చిందు జాతి ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, నాటి నుండి నేటి వరకు మా జాతి మాదిగ ఆశ్రీత కులంగా ఉన్నామని తెలియజేసినాము 27 సంవత్సరాల నుండి వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా ఉంటూ అనేక పోరాటాలు చేసినామని అన్నారు. 27 సంవత్సరాల నుండి వీర్గరకణ ఉద్యమానికి మద్ధతుగా ఉంటూ అనేక పోరాటాలు చేసినామని గుర్తు చేశారు. మంద కృష్ణ మాదిగ సానుకూలంగా మాట్లాడుతూ 59 కులాల్లో చిందు కులంగా నాకు అత్యంత దగ్గరగా ఉన్న కులము మీకు మా కులానికి పూర్వం నుండి అభినవ సంబంధాలు కలిగి ఉన్నాయని, అదే విధంగా ఉద్యమం మొదటి నుండి గణపతి నాయకత్వం లో చిందు ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. కాబట్టి మీకు సంపూర్ణ న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై కమీషన్ వేస్తుందని, చిందులు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. మీ సమావేశానికి నేను హాజరవుతానని, మంద కృష్ణ తెలిపారు. కాబట్టే సెప్టెంబర్ 1న ఆదివారం రోజున హన్మకొండ హరిత హోటల్ లో జరుగు సమావేశం వాయిదా వేయడం జరిగిందని గమనించాలని అన్నారు. త్వరలో తేదీ ప్రకటిస్తామని, మన ఉద్యమానికి సంబంధం లేని వారు ఏమి మాట్లాడిన వారిని మనం పట్టించుకోవలసిన అవసరం మన కమిటీకి లేదని గమనించాలని తెలిపారు.

# విద్యార్థులకు మూత్రశాలలు నిర్మించిన ప్రియనేస్తం

**మాట నిలబెట్టుకున్న ప్రియనేస్తం నాగరాజు**

**రూ 80 వేలతో మూత్రశాలల నిర్మాణం పూర్తి**

**నేడు హెచ్.ఎంకు హ్యాండోవర్ చేసిన వైనం**

**నాగరాజుకు కృతజ్ఞతలు తెపిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు**



**వెంకటాపూర్, ఆగష్టు 28, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం మూత్రశాలలు నిర్మిస్తామన్న ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు పది రోజుల్లో కంటైనర్ టైప్ మూత్రశాలలు నిర్మించి మాట నిలబెట్టుకున్నారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవికి హ్యాండోవర్ చేశారు. ములుగు జిల్లా ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు, జెయు అలుమ్ని అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్‌ల ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చులతో సౌకర్యాలు కల్పిస్తూ హరిజన గిరిజన, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్నారు. గిరిజన గూడాలలో విద్యార్థులకు విద్యాభివృద్ధులు నేర్పేందుకు ఏకంగా కొన్ని గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేసి టీచర్‌ను నియమించి వారి అభ్యున్నతికి ఎంతగానో పాటుపడుతున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు 48 మంది 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యాను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతుండే వారు. పాఠశాల ఆవరణ దాటి చెట్లలో మూత్ర విసర్జన చేసేవారు. పాములు, తేళ్లు తిరిగే ప్రాంతాలో విద్యార్థులు బురదలో వెళుతుంటే ఏమైనా ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. ఈ క్రమంలో స్థానిక వార్త విలేకరి శ్రీమతి పెండ్యాల ఇందిరా దేవి, విద్యార్థుల సమస్యను పత్రికాముఖంగా కథనం ప్రచురించారు. దీనిని చూసి స్పందించిన పింగిలి నాగరాజు చలించి పోయి ఆ మరుసటి రోజున పాఠశాలకు విచ్చేసి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో తన ప్రియనేస్తం ట్రస్టు ద్వారా మూత్రశాలలు నిర్మించి విద్యార్థులకు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజు నుండే కంటైనర్ టైప్ మూత్రశాలలు నిర్మించి ప్లాట్ ఫాం ఏర్పాటు చేసి టైల్స్ కూడా అమర్చారు. వీటంతటికి సుమారు రూ. 80 వేలు తన స్వంత ఖర్చులు, కొంత మంది దాతల సహకారంతో నిర్మించారు. ఈ నేపథ్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మూత్రశాలలను హ్యాండోవర్ చేశారు. కావున విద్యార్థుల తల్లిదుల్రు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు ప్రియనేస్తం ట్రస్టు అధ్యక్షుడికి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్, బండి సురేష్, కలాం ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, పెండ్యాల సలేంద్రం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# కడిగిన ముత్యం కవితక్క

**రాజకీయ లబ్ది కోసమే కవితక్కపై కేసులు**

**అక్రమ కేసులు పెట్టాలని చూస్తే ఖబర్దార్**

**ములుగు నియోజకవర్గ నాయకులు జంపన్న**

**చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు జంపన్న నాయక్**



**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** రాజకీయ లబ్ది కోసమే కవితక్క పై కేసులు అక్రమ కేసులతో అణగతొక్కాలనీ చూస్తే ఖబార్దార్ అని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు, జంపన్న చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. విపక్షాలు కేవలం వాళ్ల రాజకీయ లబ్ది కోసమే తప్పుడు ఆరోపణలు చేసి, లేని లిక్కర్ స్కాం జరిగిందని సృష్టించి, ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ పై బురద చల్లి పబ్బం గడుపుకున్నాయని తెలిపారు. తప్పుడు ఆరోపణలు, అభియోగాలు సుప్రీం కోర్టు సాక్షిగా, తొలగిపోయి కవితక్క కడిగిన ముత్యం మాదిరిగా బయటికి వచ్చిందని వివరించారు. ఉద్యమ నాయకుడి వారసురాలైన కవితక్కను వేధించి అవమానించి తప్పుడు ఆరోపణలు చేసిన వాళ్ల రాజకీయాలు భూస్థాపితం కావడానికి సమయం దగ్గరలోనే ఉందని అన్నారు. కవితక్కపై విమర్శలు చేసే ముందు తమ చరిత్ర ఏంటో తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. రానున్న రోజుల్లో కేసిఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని జంపన్న నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

**పంచాయతీ కార్యదర్శుల శ్రమను గుర్తించాలి**

**24 గంటలు విధుల్లో ఉంటూ సేవలు**

**పని ఒత్తిడితో పరేషాన్‌లో కార్యదర్శులు**

**గ్రామాల్లో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు**

**కార్యదర్శులకు తక్కువ వేతనం ఎక్కువ పని ఒత్తిడి**

**కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలు రాజు**

**కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి సుచిత్ర**

**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** గ్రామాలలో తాము ఉంటూ అహర్నిశలు చేస్తున్న శ్రమను అధికారులు, మీడియా సంస్థలు గుర్తించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలు రాజు, కన్వీనర్ పెంట రఘుల నాయకత్వంలో నాయకురాలు గడ్డం రమాదేవి, రబ్బానీ పాషా, భారతి, స్వాతి, అనిల్, బొప్పారపు రమాదేవి, విజేందర్ రెడ్డి, నర్సయ్య, పరంసింగ్, రమేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను కలిసి విన్నవించుకున్నారు. ఇటీవల కొన్ని దిన పత్రికల్లో వచ్చిన కథనాలపై వారు స్పందించి తమ ఆవేదనను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ములుగు జిల్లా కలెక్టర్ అందుబాటులో లేక పోవడంతో ఏఈ కలెక్టరేట్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు జరిగి 8 నెలలు కావస్తుంది. అప్పటి నుండి ప్రజా పాలన, ఎల్ఆర్ఎస్, ఎటర్ లిస్టు మొదలైన తమ పనులు రోజుకో సంక్షేమ పథకాలు రూపొందించడం గ్రామాల్లో వాటిని అమలు చేయడంలో పంచాయతీ కార్యదర్శులు ఎంతగానో శ్రమిస్తున్నారని తెలిపారు. ఇటీవల ములుగు జిల్లాకు గవర్నర్ రాక కారణంగా గత వారం రోజులు పంచాయతీ కార్య దర్శులు, సిబ్బంది విధుల్లో ఉన్నారని, తాము ఎన్నడూ విశ్రాంతి తీసుకున్న సందర్భాలు లేవని అన్నారు. సెలవు దినాల్లో సైతం విధులు నిర్వర్తిస్తున్నామని వారు ఆవేదన చెందారు. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నందున గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటున్నామని వారు కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లారు. అయినప్పటికీ తాము చేస్తున్న పనులను గుర్తించక పోగా కొన్ని పత్రికల్లో అసలు పంచాయతీ కార్యదర్శులు పనులే చేస్తాలేరని రాస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తాము చిన్న ఉద్యోగు లమని, నిత్యం గ్రామాల్లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి గ్రౌండ్ లెవల్ పనులు చేస్తున్నా మని, దీనిని అధికారులు, మీడియా గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మంగపేటలో 2కే రన్ జెండా ఊపి ప్రారంభించిన ఏఎస్పీ






## మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన
## పాల్గొన్న మండల ప్రజలు

**మంగపేట ఆగస్టు29. ప్రభాతవార్త** మత్తు పదార్ధాలను నిర్మూలించాలని కోరుతూ మంగపేట మండల కేంద్రంలో 2కే రన్‌ను గురువారం జూనియర్ కళాశాల ఆవరణ నుండి ఏటూర్‌నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ జెండా ఊపి ప్రారంభించారు. మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని మంగపేట పోలీస్, హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8గంటలకు మంగపేట మండల కేంద్రం నుండి కోమటిపల్లి క్రాస్ రోడ్ వరకు ఈ 2కే రన్ నిర్వహించారు. ఈసందర్బంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ యువత మత్తుపధార్థాల వినియోగం వలన చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, ఆర్థికంగా నష్ట పోతున్నారని మత్తు పధార్థాలు వాడటం వలన ఎదురయ్యే సమస్యలు జరిగే నష్టాల గురించి ఆయన వివరించారు. యువత కష్టపడి చదివి వారు చేస్తున్న పనిలో నిజాయతీగా ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఇతరులకు సహాయం గా ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిధిలోని యువతీ, యువకులు, విద్యార్థులు, యువజన సంఘాలు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ టీ షర్టులు, పార్టిసిపేట్ సర్టిఫికెట్స్, అదే విధంగా గెలుపొందిన యువతీ యువకులకు షీల్డ్స్, బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ఏటూర్‌నాగారం సీఐ శ్రీనివాస్, హోప్ స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఖలీద్, మంగపేట తహశీల్దార్ వీరస్వామి, ఎంపీడీఓ శ్రీకాంత్ బెహరా, ఫారెస్ట్ రేంజ్ అధికారి షకీల్‌పాషా, ప్రిన్సిపాల్ వీరేంద్ర, డాక్టర్ వైశాలి, ఎఇ ప్రశాంత్, పీఏసిఎస్ ఛైర్మెన్ తోట రమేష్, పలు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

## పహాని నకల్‌లపై రైతులు తీసుకున్న రుణాలను రద్దు చేయాలి
## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి




**గోవిందరావుపేట, ఆగష్టు 29, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని, పహాని నకల్‌లపై తీసుకున్న రుణమాఫీ రుణాలను రద్దు చేయాలని, రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ. రెండు లక్షల రుణమాఫీ చేయాలని, సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాడు గోవిందరావుపేట మండల తాహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ పేరుతో రైతులను రుణ విముక్తి చేసేందుకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఆంక్షలు పెట్టడంతో చాలా మంది రైతులకు రుణమాఫీ అందకుండా పోయిందన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఏజెన్సీలో పట్టాదారి పాస్ పుస్తకాలు లేకుండా పహాని నకల్‌లపై అనేక మంది రైతులు రుణాలు తీసుకున్నారని, వారికీ రైతు రుణమాఫీ వర్తింపజేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బేషరతుగా మొదలు బ్యాంకులో రైతు రుణమాఫీ జమచేయాలని అలా కాకుండా వడ్డీలు కట్టుకోమని, రేషన్ కార్డు లేవని పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవని అనేక కోరీలు పెట్టి నేడు అర్హులైన రైతులు రుణాలు మాఫీ కాకుండా ప్రభుత్వ నిబంధనలు అడ్డుగా ఉన్నాయని వెంటనే వీటిని సడలించాలని అన్నారు. రైతుభరోసా అందించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. ఖరీఫ్‌లో పండించే పంటలకు బోనస్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల తాహసీల్దార్ సృజన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగి రెడ్డి, సోమ మల్లారెడ్డి, ముల్కోజ్ శ్రీనివాస్‌చారి, గొంది రాజేష్, కట్ట వెంకటేశ్వర రావు, సోలిపురం రాజు, నిమ్మల భిక్షం, గుండు లెనిన్, తుంగపాటి సోమయ్య,ఎండి రబ్బాని, మంచాల కవిత, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నెల చెరువుపై నిర్లక్ష్యం ఎందుకో...?

## గాలికి వదిలినట్లుగానే జిన్నెల చెరువు పనులు
## నిమ్మకు తీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
## పంటలకు సాగు నీరందక రైతుల అవస్థలు
## కలెక్టర్ పట్టించుకొని చర్యలు చేపట్టాలి
## వర్షం నీటితోనే పంటలు సాగు





**మేడారం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఏజెన్సీ గ్రామాలలో ఉన్నటువంటి చెరువులపై అధికారులు దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. వరదల తాకిడికి తూములు పడయ్యాయి. మత్తడి కొట్టుకుపోయ బుంగలు పడ్డాయి. ఇదే క్రమంలో తాడ్వాయికి కూతవేటు దూరంలో కామారం జిన్నెల చెరువు మత్తడి పగిలింది. పదేళ్లగా దానికి పట్టించుకున్న నాథులే లేరు. మత్తడి ద్వారా బయటకు పోయిన నీరు అక్కడే నిల్వ ఉంటుంది. సాగునీరు లేకనే ఆయ కట్టు కిందగల పంటలు ఎండిపోతున్నాయి. చాలా పొలాలు సాగులోకి రాకపోవడం జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. చాలా సంవత్సరాల కాలంగా ఈ చెరువు మరమ్మతు పనులను అధికారులు ఏనాడు పట్టించుకున్న దాఖలాల్లేవంటున్నారు. ఇదే మండలంలోని పలు గ్రామాల్లో గల చెరువులు, కుంటలను మరమ్మతులను చేయించారు. కానీ కామారం జిన్నెల చెరువుపై క్షక్ష్య సాధింపేనే అని గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. సాగునీటి శాఖ అధికారులకు ఈ చెరువు గుర్తుకు లేదా , కావాలనే పనులు చేయించడం లేదంటున్నారు. రెండు ప్రధాన కాలువల ద్వారా పొలాలకు నీళ్లు వచ్చేవి. మత్తడి, తూము పని చేయడం లేదంటున్నారు. వర్షాలు కురిస్తేనే పంటలు పండినట్లు లేకపోతే లేదంటున్నారు. జిల్లా కలెక్టర్ పట్టించుకొని చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# రమణక్కపేటలో ఇంటింటా ఫీవర్ సర్వే

## పరిసరాల పరిశుభ్రత, డ్రైడే నిర్వాహన
## గ్రామంలో వైద్య శిభిరం



**మంగపేట ఆగస్టు29, ప్రభాతవార్త** చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రమణక్కపేటలో ఇంటింటా ఫీవర్ సర్వేను చుంచుపల్లి వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్యవిభిరానికి వచ్చిన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు.

మంగపేట మండలంలో జ్వరాల తీవ్రత అధికంగా ఉందని అందులో బాగంగానే గ్రామాల్లో వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నట్లు వైధ్యురాలు యమున తెలిపారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. డ్రైడే కార్యక్రమంలో బాగంగా ఇళ్ళల్లో, ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, తీసుకునేఆహారంపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వస్తాయని వాటిని ఎదుర్కోవాల ంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని యమున పేర్కో న్నారు. ముఖ్యంగా ఇంటి ఆవరణలో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించాలని, నీటి కుంటలు పూడ్చి వేయాలని ఆవిధంగా చేయడం వల్ల దోమల ఉధృతిని తగ్గ ించ వచ్చని ప్రతీ ఇంటిలో దోమ తెరలు వాడాలని ఆమె సూచించారు. వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

# పందులతో చాలపరిశాని పట్టించుకోని అధికారులు

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి :**

మండలంలోని దామెర గ్రామంలో పందుల సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. వాటి పెంపకం దారులు విచ్చలవిడిగా గ్రామాలలో విడిచిపెట్టడం వల్ల వాటితో వచ్చిన దోమలు కుట్టి చిన్న పిల్లలకు, పెద్దలకు జ్వరాలతోపాటుమెదడువాపు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ప్రజలకు తెలియజేస్తున్నారు. పందుల వలన ఇబ్బందితో పాటు ఇండ్లకు చొరబడి సామాగ్రిని కొరికేస్తున్నాయని వాటితో పాటు కోతులు, ఊర కుక్కలు, పందుల బెడద వల్ల గ్రామంలో కంటికి కనుకు లేకుండా పోతుందనివాటితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలకు మీడియా ద్వారా అధికారులకు వివరించారు. సంబంధిత అధికారులు తక్షణమే పందుల పెంపకం దారులను పిలిపించి న్యాయం చేయాలని ప్రజలువేడుకుంటున్నారు.

# అవయవ దానంపై అవగామన

**పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మానవ శరీర అవయవాలను, కణజాలాన్ని మార్చగలడం వైద్యరంగం సాధించిన విప్లవాత్మకమైన చర్య అని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎస్‌వి డిగ్రీ కళాశాలలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని నేత్ర అవయవ, శరీర దాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో లక్షలమంది కార్నియా సమస్యతో బాధపడుతూ కంటి చూపు లేకుండా జీవిస్తున్నారన్నారు. వారికి మరణించిన వ్యక్తి యొక్క కార్నియాను తీసి అమర్చుట ద్వారా తిరిగి చూపును ప్రసాదించవచ్చని అన్నారు. శరీర దానం చేయాలనుకున్న వ్యక్తి తన వ్యక్తిగత అంగీకారంతో పాటు కుటుంబ పరమైన అంగీకారం కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ వెంకన్న, నరహరి, రాజు, వాకులాభరణం, శ్రీనివాస్, పద్మ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## బధిలీలు,పధోన్నతులపై గిరిజన సంక్షేమశాఖ మార్గదర్శకాలు పాటించాలి

విద్య,ఆరోగ్యం,పారిశుద్ధ్యం మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఐటిడిఏ పీవో చిత్రా మిశ్రా



**ఏటూర్‌నగారం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** బధిలీలు, పధోన్నతులపై గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలి, విద్య,ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి పలుమౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రా (ఐఏఎస్) అన్నారు. స్థానిక ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం నిర్వహించిన వివిధ శాఖల అధికారుల సమావేశంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల యూనిఫామ్‌లు, మరమ్మతులకు గురైన వాటర్ ఫ్లాంట్ల పనితీరు, మరియు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఏటూర్‌నాగారం డిగ్రీ కళాశాల, ఇఎంఆర్‌ఎస్ బయ్యారం, ఎంఎస్‌ఎస్ కొత్తగూడ, దామెరవంచలోని డార్మెంటరీబ్లాక్ మరియు పర్వతగిరి ఎహెచ్‌ఎస్ ఆశ్రమ పాఠశాల మరమ్మతు పనుల స్థితి గతులపై జిల్లాలవారిగా అధికారులతో సమీక్షించారు. అలాగే సాదిరెడ్డిపల్లి, సీతానగర్, చిన్న బోయినపల్లి, కాటారం, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న మరమ్మతు పనులను వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తుగు జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, కాంటిజెంట్ ఉద్యోగుల జీతాలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. అన్ని బాలికల ఆశ్రమ పాఠశాలలలో భద్రతా కారణాల దృష్ట్యా కాంపౌడ్ వాల్స్‌ల ఎత్తు పెంచడం మరియు పాఠశాల ఆవరణలో లైట్లు ఏర్పాట్లను అలాగే గిరిజన భవన్‌తో సహా వివిధ సంస్థలో గిరిజన సంస్కృతికి సంబంధించిన వాల్ పేయింటింగ్ చేపట్టేందుకు డీడీలు మరియు డిటిడిఓలు మూడు సంస్థలను పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జీసీసీల ద్వారా ఆహారం మరియు సౌందర్య సాధనాల సేకరణలు మరియు అన్ని ట్రైబల్ వెల్ఫేర్ సంస్థల కోసం బ్లీచింగ్ ఫౌడర్‌లు కొనుగోలు చేసేందుకు ఇండెంట్లు సమర్పించాలని ఆయా శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ప్రతి నిత్యం డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు మరియు అసిస్టెంట్ ట్రైబల్ డవలప్మెంట్ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించి ఆరోగ్యం, పారిశధ్యం, మౌలిక వసతులపై పర్యవేక్షించి సమీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి పోచం, మహబూబాబాద్ డిడి సైదా మాలోత్, వరంగల్ జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి సౌజన్యం, ఈఈ వీరభద్రం, జిసిసి డిఎం ప్రతాప్‌రెడ్డి, వరంగల్ గురుకులం రీజనల్ కో ఆర్డినేటర్ జాను నాయక్, ఏటిడివో దేశీ రామ్, కొత్తగూడ ఏటిడివో భాస్కర్, శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలసిన కలెక్టర్, ఎస్పి



**మహబూబాబాద్,ఆగస్టు29,ప్రభాతవార్త:** మహబూబాబాద్‌జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా డి.రవీంద్రశర్మ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఏఎస్పి చెన్నయ్య ఉన్నారు.

## పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

**పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**

పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువార ంపరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు 15లక్షల 1740 విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 39 మంది లబ్ధిదారులకు 11లక్షల 87500 రూపాయల విలువ గల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ సిఎంఆర్‌ఎఫ్ పేద ప్రజలకు వరమని, గతంలో ఎమ్మెల్యే ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అంజేయడం జరుగుతుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాయంతో పంపిణి చేసామని అన్నారు.

పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 874 మంది లబ్ధిదారులకు 8కోట్ల 75 లక్షల ఒక వెయ్యి 184 రూపాయల చెక్కులనను పంపిణి చేశామని, 61609 విలువ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేశామని అన్నారు. మొత్తం 1,483 మంది లబ్ధిదారులకు రూ.10కోట్ల 68లక్షల62వేల 984 రూపాయలు పంపిణి చేసామన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్‌ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరుపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎం సహాయనిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్దంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు.

గత 10 సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణలక్ష్మి పథకం సీఎంఆర్‌ఎఫ్‌లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు. ఎన్నిక ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి పేదవాడిని ఆదుకోవాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎంఆర్ రేవంత్‌రెడ్డికి లబ్ధిదారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తక్కల్లపల్లి స్వర్ణలత, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్ జాబితా రూపకల్పన పటిష్ట చర్యలు

ఎన్నికల నర్వహణకు పోలింగ్ కేంద్రాలు

రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.సార్థసారథి



**ములుగు/తాడ్వాయి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పి. పార్థసారధి అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి. పార్థసారధి హైదరాబాద్ నుండి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాడ్వాయి తహసీల్దార్ కార్యాలయం నుంచి జిలాలన కలెక్టర్ దివాకర టి.ఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫొటోతో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అనాననరు. ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆయన కోరారు. పంచాయతీ ఎన్నికల కోసం అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలు గుర్తించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్‌లను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు నిర్వహించాలని, మొదటి దశ బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గర్తించి వారి వివరాలు అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు గా విధులు నిర్వర్తించే వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుండి 10 మంది రిసోర్స్ పర్సన్స్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలని అన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు వివిధ దశలలో జరుగుతాయని, దానికి సంబంధించి ముద్రించాల్సిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రెస్ మొదలగు అంశాలను ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరుతున్న మైనర్లు

### పోలీసుల కళ్లుగప్పి త్రిబుల్ రైడ్ విన్యాసాలకు జంకుతున్న జనం

**పరకాల– ప్రభాతవార్త:** రోజు రోజుకు మైనర్ల రాష్ డ్రైవింగ్ పెచ్చుమీరుతోంది. 18 ఏళ్లు నిండిన వారే ద్విచక్ర వాహనాల లైసెన్స్ అర్హులు. పరకాలలో ఈ నిబంధనలు ఏమీ పనికి రావడంలేదు. ఇక్కడ ఆర్టీఏ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడంతో చిన్నారుల ఆగడాలకు హద్దులేకుండా పోతుంది. అయితే పోలీసులు రోడ్డు నిబంధనలు విషయాలను పరిశీలిస్తుంటారు. ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలు జరినామాలను విధిస్తున్నప్పటకీ ఈ మైనర్ డ్రైవ్ విషయంలో ఎలాంటి చర్యలు లేకపోవడంతో వారి ప్రవర్తన మితిమీరుతోంది. మైనర్లు రోడ్లపై బైక్ విన్యాసాలతో హాల్‌చల్చేస్తున్నారు. బండ్లను ఇష్టానుసారంగా నడుపుతూ ప్రమాదాలకు బాధ్యులుగా మిగులుతున్నారు. పదేళ్ల నుంచి 17 ఏళ్ల వయస్సులో అతేవేగంగా ఉన్న ఉన్న చిన్నారులు విన్యాసాలు చేస్తూ ద్విచక్ర వాహనాలు నడుపుతూ బాటాసారులను ఇబ్బందిపెడుతున్నారు. ఎక్కడ వచ్చి తమను ద్విచక్ర వాహనాలతో డీ కొడతారోనని ఆందోళన చెందుతున్నారు. పిల్లలు, బైక్లపై వస్తున్నారంటే పక్కకు జరిగి కాపేసు ఆగి వెళ్లాల్సిన దుస్థితి.

**బాధ్యతను విస్మరిస్తున్న తల్లిదండ్రులు....**

చిన్నారులకు ద్విచక్ర వాహనాలను ఇచ్చే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచన చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు బాధ్యతను విస్మరించి వయస్సు, డ్రైవింగ్, లైసెన్స్ లేని చిన్నారులకు బైక్లు, ఇచ్చి రోడ్లపైకి పంపడం సరికాదని పట్టణ వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు మైనర్లకు బండ్లు ఇవ్వకపోవడమే మంచిదని పలువురు కోరుతున్నారు.

**ట్రిపుల్ రైడ్....**

అసలే మైనర్ డ్రైవ్ అందులో త్రిబుల్ డ్రైవ్ చేసుకుంటూ దర్జాగా రోడ్డుపై నుంచి వెళ్లడంతో పక్కన వాహనదారులు, బాటసారులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఎక్కడ ఆ బాలుడు వచ్చి ఢీ కొడతాడోనని ఆందోళన చెందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో మైనర్ల తల్లిదండ్రులకు కెమెరాతో ఫోటోలు తీసి ఇంటికి జరిమానాలు విధిస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇస్తో ప్రోత్సహిస్తున్నారు. ఇక్కడ అలాంటివి లేకపోవడం వల్ల విచ్చలవిడిగా చైల్డ్ డ్రైవ్, త్రిబుల్ డ్రైవ్ కొనసాగుతోంది. దీనిని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన కోదాటి మాధవరావు కూతురు అన్నం ప్రభాకర్‌రావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధువరులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్‌కుమార్‌తో పాటు దుర్గం సాంబయ్య కుమారుని వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో పాటు టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, సహకార సొసైటీ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కాడారి రాజు, వై.స్వామి, శేషగిరి, సీనియర్ నాయకులు గొల్లే మహేందర్, సూరారం మాజీ సర్పంచ్ సాంబమూర్తిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు పోచమ్మ బోనాల జాతరలో నన్నపునేని నరేందర్

### ప్రత్యేకంగా ఆహ్వానించిన నిర్వాహకులు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**
వరంగల్ నగరంలోని ఉర్సు హరిజనవాడలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, బోనాల జాతరకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, ఈ సందర్భంగా ఆయనతో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ అమ్మవారి దయతో వరంగల్ తూర్పు ప్రజలందరికి అంత మంచి జరగాలని కోరుకుంటున్నట్లు నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, మాజీ కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, రజాక్, మరుపల్ల గౌతమ్, భైరి వంశీ, భైరి హరీష్, దేవాలయం గౌరవ అధ్యక్షులు పోలేపాక రాజన్ బాబు, అధ్యక్షులు పసునూరి మల్లేషం, ఉపాధ్యక్షులు మేకల లింమూర్తి, పోలేకపాక కుమారస్వామి, దౌడు మల్లేశం, మంద నవీన్, పసునూరి యాదగిరి, రాజు రమేష్, మేకల రవి, బీమయ్య, గోపాల్, శరబంధం, కొమురల్లి, ధర్మేందర్, బాబు, లోకేష్, అఖిల్, రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నడికూడ,ప్రభాతవార్త: నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.నడికూడ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం 45 మంది లబ్ధిదారులకు 45 లక్షల 5220 వేల విలువ గల చెక్కులను,33 మంది లబ్ధిదారులకు 9 లక్షల 696 వేల విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిదులు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారఖ్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు.ఇప్పటి వరకు నడికూడ మండల వ్యాప్తంగా 1 కోటి 32 లక్షల 15312 రూపాలయ విలువ గల 132 కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులకు,37 లక్షల 83500 విలుల గల 126 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని పిలుపునిచ్చారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిదులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండాలి**

**ఓటింగ్ మెర్జింగ్ పక్రియ నూరుశాతం పూర్తి చేయాలి**

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి**

**జిల్లాలోని రాజకీయ పార్టీలతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారధి**

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:**
పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారధి హైద్రాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండాలని వార్డులో ఉండే విధంగా చేపట్టిన ఓటర్ మెర్జింగ్ ప్రక్రియను నూరుశాతం పూర్తి చేయాలని వారు తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీడియో కాన్పరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయితీలు 325 ఉండగా, మొత్తం మెర్జింగ్ ప్రక్రియ 80శాతం పూర్తయిందని, మిగతా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3లక్షల 85వేల మంది ఉన్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయితీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫోటోతో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలన్నారు.ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయితీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులను తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తులు నిర్వహించాలని మొదటి దశ బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి వారి వివరాలు అందజేయాలని రిటర్నింగ్ అధికారులు, ప్రిసీడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10మంది రిసోర్స్‌పర్సన్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలన్నారు. గ్రామ పంచాఇయతీ ఎన్నికలు వివిధ దశల్లో జరుగుతాయని దానికి సంబంధించి ముద్రించాల్సిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రెస్ మొదలగు అంశాలను ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

**– ఓటర్ జాబితా ప్రదర్శన –**

వార్డుల వారీగా రూపొందించిన ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను వచ్చే నెల 9వ తేదిన అన్ని గ్రామ పంచాయితీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించాలని జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలతో వచ్చేనెల 10న జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు ఎంపిడివోల ఆధ్వర్యంలో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు మార్పులు, చేర్పులు వచ్చే నెల 7 నుంచి 13 వరకు స్వీకరించాలని, ఆర్డీవోల ఆధ్వర్యంలో వాటిని చేపట్టాలని సూచించారు. అభ్యంతరాలు వచ్చేనెల 19తేదిలోగా జిల్లా పంచాయితి అధికారి ద్వారా పూర్తి చేయాలని, పూర్తిస్థాయి వార్డులు, ఫోటోలు, ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 21తేదిన అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పి సిఈవో రామిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కవితకు బెయిల్ నైతిన విజయం..

**మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి**

**పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ఎమ్మెల్సీ కవితకు బేయిల్ రావడం నైతిక విజయమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటణలో హర్షం వ్యక్తం చేశారు. సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగానే చూడటం పట్ల న్యాయస్థానం కూడా తప్పుబట్టిందన్నారు. ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కవిత చేయని తప్పుకు బలి చేశారంటూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం పాలసీలో ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ కక్ష్యతో దర్యాప్తు సంస్థలు పెట్టిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆధారాల్లేని కేసులో ఐదు నెలలు జైలులో ఉంచడం బాధాకరని, సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.






## చర్లపల్లి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**ప్రతీ పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండాలి – ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్**



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం ప్రాథమిక పాఠశాలలో తెలుగు గురువారం రోజున జాతీయ క్రీడా దినోత్సవం,తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు బత్తుల రవిందర్‌లు ప్రముఖ హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు.విద్యార్థులు ప్రాథమిక ధశ నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,క్రీడలు ఆడడం శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు.క్రీడలలో రాణించిన వారికి రాష్ట్రంలో,దేశంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.కాబట్టి దేశంలో మంచి క్రీడాకారులను తయారుచేయడానికి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలు నేర్పించవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.ప్రతీ ప్రాథమిక పాఠశాలలో ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.గిడుగు రామ్మూర్తి యొక్క జయంతి పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కూడా జరుపుకుంటున్నామని అన్నారు.తెలుగు భాషా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.అదేవిదంగా క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించి భహుతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యావాలంటీర్లు బాబురావు,జ్యోతి,అంగన్వాడి టీచర్లు సంధ్య,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల ఇంటింటి సర్వేపై ఎమ్మార్వో శిక్షణ కార్యక్రమం



**నడికూడ,ప్రభాతవార్త:** హన్మకొండ జిల్లా నడికూడ మండలం ఎమ్మార్వో ఆఫీసులో కలెక్టర్ ఆదేశాల మేరకు సూపర్వైజర్లకు,బీఎల్ఓలకు ఓటర్ల ఇంటించి సర్వేపై ఎమ్మార్వో నాగరాజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.బీఎల్ఓలు ఇంటింటి సర్వే చేసి తప్పులను,కొత్త ఓటర్లను గుర్తించి బిఎల్ఓ యాప్‌లో అప్లోడ్ చేయాలని,తప్పులు ఉంటే ఫామ్-8 ద్వారా సవరణ చేయాలని సూచించారు.మరణించిన వారిని గుర్తించి ఫారం-7 ద్వారా మరణ ధృవీకరణ పత్రం అప్లోడ్ చేసి మరణించిన వారి ఓటర్లను తొలగించాలని తెలిపారు.బిఎల్ఓలు తమ విదుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సక్రమంగా విదులు నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ హేమానాయక్, ఎఎస్ఓ సునిత, సూపర్వైజర్లు మహేశ్, ప్రభాకర్ బిఎల్ఓలు పాల్గొన్నారు.

## వివాదాస్పద స్థితిలో విద్యార్థి మృతి

**హసన్‌పర్తి, ప్రభాతవార్త :** హసన్‌పర్తి మండలంలో ఎల్లాపూర్ గ్రామశివారులో గల ఆర్బిట్ టెక్నో స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నఅనుమండ్ల నరసింహారెడ్డి (12) అనే విద్యార్థి గురువారం మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన అనుమండ్ల రామ్‌రెడ్డి కుమారుడు నరసింహారెడ్డి ఆర్బిట్ టెక్నో స్కూల్ రెసిడెన్షియల్ విధానంలో 8వ తరగతి చదువుతున్నాడు. రాఖీ పండుగకు ఇంటికి వెళ్ళిన నరసింహారెడ్డి తిరిగి 26 ఆగష్టు ఉదయం పాఠశాలకు తిరిగి వచ్చాడు. 27 ఆగష్టు జ్వరంగా ఉందని పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకు రాగా, పాఠశాలలో ఉన్నమెడికల్ ద్వారా చికిత్స నిర్వహించారు. ఆగష్టు 29 రోజున ఉదయం నరసింహారెడ్డి వాంతు చేసుకోవడంతో మరో గోలిమందు ఇచ్చారు. అనంతరం మళ్ళీ వాంతు చేసుకోవడంతో పరిస్థితిని గ్రహించిన యాజమాన్యం హన్మకొండ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అప్పటికే విద్యార్థి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలోనే మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో విద్యార్థి మృతదేహాన్ని నగరంలోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. దీనిపై విద్యార్థుల బంధవులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున గొడవ చేసి, తన కొడుకు మరణానికి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని రోధించడం పలువురిని కలచివేసింది. పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎంలో మృతదేహాన్ని ఉంచినట్లు వారు తెలిపారు.

# జిల్లాలో రాష్ట్ర గవర్నర్ విస్తృతస్థాయి పర్యటన

**- రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లా**

**- అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువు..**

**- జిల్లాలో అనేక ప్రత్యేకతలు..**

**- సమీక్షలో ఎంపీ ఎమ్మెల్యేలు కావ్య, శ్రీహరి, పల్లారాజేశ్వర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు అదనపు కలెక్టర్లు శాలువాలు కప్పి పూలమొక్కలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించి జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై వివిధ శాఖలజిల్లా అధికారులు,జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.




**- జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై గవర్నర్‌కు వివరణ..:** అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ గవర్నర్‌కు వివరించారు. తెలంగాణ ఏర్పడ్డాక ఉమ్మడి వరంగల్ జిల్లానుంచి 2016లో జనగామ జిల్లా ఏర్పడిందని, జిల్లాలో 12మండలాలు ఉండగా 281గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలిపారు. 2011సెన్సెస్ ప్రకారం జిల్లాలో మొత్తం 5,34,991మంది జనాభా కలిగి ఉందన్నారు. పాలకుర్తి సోమలింగేశ్వరస్వామి ఆలయం, చిల్పూరులోని బుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయం, వల్మిడి రామాలయం, జాఫర్‌గడ్‌లోని నరసింహస్వామి ఆలయం, బమ్మెర పోతన, ఇలా ఎన్నో చారిత్రక కట్టడాలకు జిల్లా నిలయంగా మారిందన్నారు. అలాగే పెంబర్తి హస్తకళలు జిల్లాకే తలమానికమని, పెంబర్తి గ్రామం 2023లో ఉత్తమ టూరిజం గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు. అలాగే ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమశాఖ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాలశాఖ, ఫిషరీస్, ఉద్యానవనశాఖ, వెటర్నరీశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోని మహిళాశక్తిపథకం, స్వయంసహాయక సంఘాలకు చెందిన పలు అంశాలపై కలెక్టర్ గవర్నర్‌కు వివరించారు.

**- రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా జనగామ..: ఎంపీ కడియం కావ్య**

జనగామ జిల్లా రాష్ట్రంలో అత్యంత నిరుపేద జిల్లా అని, కానీ ఇప్పుడు రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా పేరొందిందని ఎంపీ కడియం కావ్య తెలిపారు. అలాగే తనను ఈ ప్రాంతం నుంచి రెండవ మహిళా పార్లమెంటీరియన్‌గా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

**- అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువు..: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

ఈ ప్రాంతం అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో మొదలైన ఆందోళనలు, ఉద్యమాలు తరువాత కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తిచెంది రాష్ట్రాన్ని ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రేమ, ఆప్యాయతలను పంచుతూ మంచి సహృదయులని తెలిపారు. జిల్లా చిన్నది అయినప్పటికీ యువశక్తి కలిగిన జిల్లా అని తెలిపారు.

**- జిల్లాలో అనేక ప్రత్యేకతలు..: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ఇతర ప్రాంతాలతో పోలిస్తే జనగామ జిల్లా అనేక ప్రత్యేకతలు కలిగి ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. నిజాం అతని అనుచరులకు వ్యతిరేకంగా అనేక విప్లవాత్మక ఉద్యమాలకు, ఆందోళనలకు జన్మస్థలం జనగామ అని, అదే సమయంలో అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు.

## నేటితరం యువకులు క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలి

*రఘునాథపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :*



నేటితరం యువతీ యువకులు క్రీడలపట్ల ఆసక్తిపెంచుకోవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడాకారులు, క్రీడాభిమానులందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. హాకి దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. నా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నాకర్తవ్యం అన్న ధ్యాన్‌చంద్ మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజా ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, మినుముల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్, బండికుమార్, నూనెముంతల యాకస్వామి, తాటికొండ వెంకటేశ్, మరకాల మహేందర్‌రెడ్డి, కుమార్, పర్వతాలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

*దేవరుప్పుల, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలకేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను పాఠవాల కరస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన భారత హాకి మాంత్రికుడు శ్రీధ్యాన్‌చంద్ జయంతి నేడు అని ఆయన స్ఫూర్తితో మన క్రీడాకారులంతా విశ్వవేదికలపై భారత ఖ్యాతిని చాటారని తెలిపారు. అదేవిధంగా శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో హాకీ క్రీడను ప్రారంభించారు. దేవరుప్పుల మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు, రిటైర్డ్ హెచ్‌ఎం జాతీయ క్రీడాకారుడు పిట్టల సోమయ్య, సురంజన్‌రెడ్డి,జక్కుల గంగరాజు, ఇనుమల నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన మహిళా కాంగ్రెస్ శ్రేణులు

*రఘునాథపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :*



ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను రఘునాథపల్లి మండల మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ పేర్నె ఉషా రవి ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. మహిళా కాంగ్రెస్ నూతన మండల గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడంలో భాగంగా మండలంలోని 36గ్రామాలు ఉండగా అందులో 28గ్రామాలకు మండల మహిళ గ్రామశాఖ అధ్యక్షురాలను నియమిస్తూ ఎమ్మెల్యే, ఎంపీలకు నివేదిక అందించారు. పార్టీ ప్రభుత్వ గెలుపుకోసం కృషిచేసిన వారికి స్థానిక సంస్థలలో అవకాశాలు కల్పించాలని కోరారు.అలాగే మండలంలోని మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలని ఎంపీని కోరగా ప్రతీ మహిళకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తుమ్మ విజయమేరి, బుట్‌రెడ్డి శ్రీలతరెడ్డి, శ్రీలత, అరుణ, లింగమ్మ, రాగిరి స్వప్న, జూకంటి పద్మ, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీసైన్స్ ల్యాబ్ నిర్మాణం పరిశీలించిన నోడల్ అధికారి

*పాలకుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని ఉన్నత పాఠవాలలో పీఎం శ్రీ పథకం ద్వారా మంజూరైన సైన్స్ ల్యాబ్ నిర్మాణ ప్రగతిని మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రమేష్ తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పీఎం శ్రీ ద్వారా మంజూరైన ఈ సైన్స్ ల్యాబ్ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వరం లాంటిదని, ఈ సైన్స్ ల్యాబ్ విద్యార్తుల ఆలోచన నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి ప్రయోగశాల ద్వారా వాస్తవ విషయాలను తెలుసుకోవడానికి పరిశీలన శకినతని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని, త్వరలో ఈ సైన్స్ ల్యాబ్ అందుబాటులోకి వస్తుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## జిల్లాలో గవర్నర్‌కు ఘనస్వాగతం

*జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ గురువారం రావడంపట్ల గవర్నర్‌కు జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పుష్పగుచ్ఛం అందచేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం అదనపు కలెక్టర్లు (రెవెన్యూ, స్థానిక సంస్థలు) రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్‌లు గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ కడియం కావ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వేర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున జిల్లా అధికారులు పాల్గొని గవర్నర్‌కు పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లో పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు.

## 31లోగా డాక్ అదాలత్‌కు దరఖాస్తులు అందించాలి

*జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

సెప్టెంబరు 9వ తేదీన రాష్ట్రస్థాయి డాక్ అదాలత్ నిర్వహిస్తున్నందున పోస్టల్‌శాఖ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను పరిష్కరించుకునేందుకు ఈనెల 31తేదీలోగా దరఖాస్తులను అందించాలని చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ ఎం.లక్ష్మీ మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు తమ ఫిర్యాదులను ఒక పోస్టల్ కవర్‌లో ఎం.లక్ష్మీమాధవి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం హైదరాబాద్ రీజియన్ హైదరాబాద్ 500001 చిరునామాకు ఈనెల 31వ తేదీలోపు పంపించాలని తెలిపారు. కవర్‌పై డాక్ అదాలత్ అని వ్రాయాలని సూచించారు. ఫిర్యాదు దారులు తమ ఫిర్యాదుతోపాటు కమ్యునికేషన్‌కోసం వారి మొబైల్ నంబర్, ఈ మెయిల్ ఐడీ, చిరునామాను తెలియచేయాల్సిందిగా కోరారు. సెప్టెంబరు 10వ తేదీన నిర్వహించే అదాలత్ గూగుల్ మీట్ లింకును మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడీ ద్వారా తెలియచేడం జరుగుతుందన్నారు.

## నేడు బైరవస్వామి విగ్రహ ప్రతిష్ఠ

*బచ్చన్నపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :*



రాష్ట్ర ంలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటైన కొడ్వ టూరు సిద్దేశ్వ రస్వామి దేవస్థా నంలో నేడు(శుక్రవారం) బైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి పరమ భక్తులైన మాజీ ధర్మకర్త బీంరెడ్డి మల్లారెడ్డి కవిత దంపతులు కోడూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానానికి బైరవ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతోపాటు విగ్రహ ప్రతిష్ట వారి చేతుల మీదుగానే నిర్వహిస్తారని తెలిపారు. అలాగే అన్నదాన సత్రం భవనం అదనపు పొడిగింపు కొరకు మాజీ ధర్మకర్త భీమ్‌రెడ్డి మల్లారెడ్డి కవిత దంపతులు వారి సొంత ఖర్చులతో నిర్మించడానికి నిధులు ఏర్పాటు చేశారని తెలిపారు. మల్లారెడ్డి కవిత దంపతులు తమ పూర్వీకుల నుంచి సిద్దేశ్వర స్వామి పరమ భక్తులు అని దేవస్థానానికి అనేక విరాళాలు అందించడంతోపాటు దేవస్థానం అబివృద్ధికి చాలా కృషిచేశారని తెలిపారు.

# విద్యార్థులు మేజర్ ధ్యాన్ చెందును స్ఫూర్తిగా తీసుకోవాలి

## -ప్రధానోపాధ్యాయులు జి.రామచంద్ర రావు

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

విద్యార్థులు మేజర్ ధ్యాన్ చెందును స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు జి.రామచంద్ర రావు అన్నారు.గురువారం జడ్పీహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ప్రధానోపాధ్యాయులు జి.రామచంద్ర రావు అధ్యక్షతన స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు చిన్నానాటి నుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని చురుకుగా పాల్గొనాలని విద్యతోపాటు ఆటలు జీవితానికి చాలా ముఖ్యమని ఉద్బోధించారు.ఆటలు శారీరక దారుడ్యానికి మానసిక ఆరోగ్యానికి దోహదపడుతాయని అన్నారు.చిన్ననాటి నుండి ఆటలలో కుందే గెలుపు ఓటములు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనే ఆత్మస్థైర్యాన్ని అందిస్తాయని అందుకే విద్యార్థులు పాఠశాలలో ఉండే గేమ్స్ పిరియాడ్ని సార్థకం చేసుకోవాలని తరగతుల వారిగా గేమ్స్ పర్యటన కూడా గురజాల పాఠశాల అందిస్తున్నదని,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.తదనంతరం పాఠశాల స్థాయిలో నిర్వహించినటువంటి ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.కార్యక్రమానికి ముందు ద్యాన్చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పిఆర్ పిత ఈ.చంద్రశేఖర్, ఎంప సాధత్, ఏ.చంద్రకళ, ఎండి రాయబోసు, వి రవికుమార్, పాఠశాల పిడి బి రవీందర్ మరియు విద్యార్థులు హాజరైనారు.

**నల్లబెల్లిలో....**

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శవాణి హైస్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగబోయిన రవి మాట్లాడుతూ జాతీయ ఐక్యతను ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడానికి యువతరాన్ని క్రీడలలో నిమగ్నమయ్యేలా ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుంది. భారత హాకి మాంత్రికుడు దివంగత మేజర్ ద్యానిచందర్ గౌరవార్థం ఆయన జన్మ దినమైన ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ఇంచార్జి కవిత, ప్రిన్సిపాల్ సుధాకర్, రెజ్లింగ్ కోచ్ ఇటుకాల దేవేందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల గుండా ర్యాలీ చేసి కేక్ను కట్ చేశారు. అనంతరం విద్యార్థులు పిరిమిడ్లు వేశారు. ఇటీవల రెజ్లింగ్లో గెలుపొందిన విద్యార్థులను శాలువాతోప ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ ద్యాన్చంద్ క్రీడా స్ఫూర్తిని ప్రపంచంలో ప్రతిక్రీడాకారుడు గుర్తు పెట్టుకోవాలన్నారు.అనంతరం పీడిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్,కోశాధికారి కందికొండ రాజు, కోచ్ ఇటుకాల దేవేందర్, ప్రిన్సిపాల్ రవి, మణికంఠ, పీఈడీ ఐలయ్య, గై శ్రీధర్, కక్కెర్ల ప్రమోద్, మాటేటి యువరాజు, కందికొండ రాజ్కుమార్, కందికొండ సుధాకర్, కందికొండ లక్ష్మణ్, కొంగర నరేష్, కందిపల్లి శంకర్, కామిశెట్టి శ్రీకాంత్, గొర్కటి రాజ్కుమార్, చాంద్పాషా తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం ప్రారంభించారు. గతంలో ఆర్అండ్బి గెస్ట్ హౌస్గా ఉన్న కార్యాలయాన్ని అన్ని హంగులతో నిర్మించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండు సమీపంలో ఉన్న అతిథి గృహాన్ని క్యాంపు కార్యాలయంగా మార్చడానికి ఉద్దేశం ఏమిటంటే నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాలకు చెందిన ప్రజలకు అందుబాటులో ఉంటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్రెడ్డి, జగన్మోహన్రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తిని నరేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, డివిజన్లోని పలు మండలాల పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిదులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త




షరతులు లేకుండా అర్హులైన రైతులకు 2లక్షలు రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నర్సంపేటలోని ఆర్డివో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గత నెలపదిహేను రోజులుగా రుణమాఫీ ప్రక్రియ జరుగుతున్నదని,కానీ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన షరతుల వల్ల ఈ రోజువరకు 50శాతం రైతాంగానికి కూడా రుణమాఫీ జరుగులేదని,రాష్ట్రంలో రుణమాఫీకి అర్హులైన రైతులు 42లక్షలకు పైగా ఉన్నప్పటికీ ఈ రోజు వరకు సగం మంది రైతులకు రుణమాఫీ అందలేదని అన్నారు.ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ 2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.తదనంతరం వివిధ డిమాండ్లతో ఆర్డీవోకి వినతిపత్రం అందించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, బోల్ల సాంబయ్య, మండల నాయకులు బుర్రి ఆంజనేయులు, ఎస్కే అన్వర్, సారయ్య, శ్రీనివాస్ రెడ్డి కట్టయ్య, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ రాజు, అనిల్, జగన్నాధం, నాగమణి, నరేష్, ఇంద్ర, కేరి, యాకలక్ష్మి, రాజేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ హామీద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ మృతుని కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ గురువారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాయకులు మాసంపల్లి అఖిల్, పరికి నవీన్, జక్కోజు కృష్ణ, పోడేటి పవన్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం కృషి చేయాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. జాతీయ వాదాన్ని సిద్దంతంగా దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలా చేరి వికసిత్ భారత్లో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు ముప్పారపు జగదీష్, కాతరబాది చిరంజీవి, యాదగిరి నవీన్, ప్రధాన కార్యదర్శులుగా ముకిడె ప్రభాకర్, చెల్పూరి రాజు, కార్యదర్శిగా దూలం రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నీలం రాజు, కక్కెర్ల నాగరాజు, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు కొండపాక మధు, ఎస్టీ మోర్చ అధ్యక్షులు బానోతు వెంకటేష్ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నాయకులు కట్ల రాంచందర్రెడ్డి, అన్న లింగన్న, నూతనకంటి శ్రీనివాస్, ఎడ్ల శశిధర్రెడ్డి, అచ్చ దయాకర్, ఆముదాల రమేష్, పల్లకొండ శ్రీను, ఈర సందీప్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుబాషను పెంపొందించుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త



విద్యార్థులు తెలుగుబాషాపైన మక్కువ పెంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళిదాస్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం హైస్కూల్లో గురువారం తెలుగు బాషా దినోత్సం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు బాషపైన పట్టు పెంచుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయుడు మన్నెం బాబు వేమన శతకం పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామదాస్, నరేందర్, ఊర్మిళ, రమేష్, ఇంద్రసేనారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరి క్లబ్ ఆధ్వర్యంలో విగ్రహాల ఆవిష్కరణ

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



రోటరి క్లబ్ అంకుల- వరంగల్ వారి సహకారంతో గురువారం నల్లబెల్లి మండల కేంద్రాంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లడే రవీందర్ అధ్యక్షతన జరిగిన విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మన జాతిపిత మహాత్మగాంధీ, మాజీ రాష్ట్రపతి సర్వేలపల్లి రాధకృష్ణన్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ ప్రధాన కార్యదర్శి జక్కుల సుభాష్, కోశాధికారి పుల్లూరి శ్రీధర్లు పాల్గొన్నారు. ఏపీపీసీ చైర్మన్ శ్రీమతి కనకం అనూష, శాశ్వతదాత గంగిశెట్టి శ్రీనివాస్గుప్తా, రోటరిక్లబ్ అంకుర వరంగల్ బీవోడబ్ల్యూ సభ్యులు నక్కిరెడ్డి మహేందర్, కందకట్ల నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, భద్రీనాథ్, శోభారాణి, రాంబాబు, యూపీఎస్ అరవయ్యపల్లి ప్రధానోపాధ్యాయులు కిషన్ పాల్గొన్నారు.

# మహ్మదాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, ఆగస్టు 29,ప్రభాతవార్త



మండల ంలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 85మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి 7గురికి రక్త పూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పృధ్వీరాజ్ మాట్లాడుతూ ఈ వర్షాకాలలో మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడకుండా కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టి ఆసుపత్రి సూపరెండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కంపేటి రాజయ్య మాట్లాడుతూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని, శ్రావణపల్లి బొగ్గు బ్లాకుల అమ్మకాన్ని ఆపివేయాలని కోరారు. సింగరేణి యాజమాన్యం లాభాలు ప్రకటించి 35 శాతం కార్మికులకు వాటా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సొంతింటి కలను నెరవేర్చాలని, పెర్క్స్ పై ఇన్‌కం టాక్స్ వాపస్ చేయాలని, సింగరేణి రావలసిన 30 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. 11వ వేజ్‌బోర్డు జీతాల ప్రకారం రిటైర్డ్ అయిన వారికి పెన్షన్, గ్రాట్యూటి సరిచేసి చెల్లించాలని, మస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్‌లకు జనరల్ మజ్దూర్‌గా అవకాశం కల్పించాలన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగినందున స్ట్రక్చర్ సమావేశాలను నిర్వహించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసుబాబు, ఉమా, నరసింహా, బాష, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సంతోష్‌నాయక్‌కు ఘన సన్మానం

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త



సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్‌నాయక్‌ను సేవాలాల్ సేన రాష్ట్ర, జాతీయ నాయకులు గురువారం జనగామలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. జనగామ జిల్లా కేంద్రంలోని కెమిస్ట్రీ భవన్‌లో సేవాలాల్ సేన ప్రమాణ స్వీకారం, సన్మాన మహోత్సవ సంకల్పసభ సేవాలాల్ సేన వ్యవస్థాపక ప్రణాళిక త్రిసభ్య కమిటీ చైర్మన్ ధారవత్ ప్రేమ్‌చంద్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో సంతోష్‌నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంతోష్‌నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన రాష్ట్రంలో ఏ చిన్న సమస్య వచ్చినా వారి వెంట సేవాలాల్ సేన ఉంటుందని అని బంజారా జాతీ ప్రయోజనాల కోసం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 మాసాలు గడచినా గిరిజన సంక్షేమ శాఖకు మంత్రిని కేటాయించకపోవటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రియంబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని, రాష్ట్రంలోని గిరిజన హాస్టల్స్‌లో మెను ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్, జాతీయ అధ్యక్షులు బూక్య చిన్న బాబునాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ లక్ష్మణ్‌నాయక్, తెలంగాణ ఇంచార్జీ ముడవత్ కృష్ణనాయక్, రేఖ్యానాయక్, రఘురాంనాయక్, సంజీవ్‌నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలతో పీజీ కళశాల..!

**-పీజీ కళశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల జోసెఫ్**

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పీజీ కాలేజ్ సొంత భవనం లేక సింగరేణి పాఠశాలలో రెండు గదులను తాత్కలికంగా కేటాయించారని, కళశాలలో పిచ్చి మొక్కలతో లోపలికి వెళ్లే దారిలేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్దయర్శి నేరేళ్ల జోసెఫ్ అన్నారు. వారు మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులు విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవాలని పీజీ కళశాలకు సొంత భవనాన్ని నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా విద్యార్థులు డిగ్రీ చేసిన తర్వాత దూరప్రాంతాలకు వెళ్లి చదవాల్సి వస్తుందని ఈవిద్యాసంవత్సరానికైనా తాత్కలిక భవనం ఏర్పాటు చేసి ఈఅకాడమిక్ ఇయర్ కొనసాగించాల్సిందిగా సూచించారు. పిజి కళశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు సబ్జెక్టు చెప్పడానికి లెక్చరర్స్ కూడా అందుబాటులో లేరని, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాకేత్ రెడ్డి, అరవింద్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో సత్తా చాటుతున్న సాత్విక్ యాదవ్

చిట్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త



ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన అండర్-14 క్రికెట్ మ్యాచ్‌లో జైపూర్ టీంపై కంచిక సాత్విక్ యాదవ్ 24బంతుల్లో 43పరుగులు సాధించి మ్యాచ్ గెలుపునకు కీలక పాత్ర పోషించాడు. జేఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న పంచిక సాత్విక్ యాదవ్ బ్యాటుతో మెరుపులు మెరిపించి, 24బంతుల్లో 43పరుగులు చేసి మ్యాచ్ విన్నింగ్‌కు తోడ్పాడ్డాడు. అటు బ్యాట్‌తో కాకుండా బౌలింగ్‌లోను సాత్తాచాటి కీలమైన రెండు వికెట్లు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా పంచిక సాత్విక్ యాదవ్‌ను జైపూర్ టీం మేనేజ్మెంట్ విజయాన్ని అందించిన హైదరాబాద్ టీంకు కప్పు ఇచ్చి అభినందించడం జరిగింది. విజయాన్ని అందుకున్న హైదరాబాద్ టీం ఆనంద ఉత్సవాల్లో మునిగిపోయారు.

## జడల్‌పేట ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

చిట్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జడల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు పాఠశాల విద్యార్థులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య తెలిపారు. ఈసందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ..క్రీడాకారుడు ధ్యాన్ చందు పుట్టినరోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమని తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య మాట్లాడుతూ..క్రీడల వల్ల శరీర ధారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఆటలు ఆడాలని, క్రీడల యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్ మొదలైన క్రీడలు నిర్వహించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు వాసవి క్లబ్ తంగళ్లపల్లి రాజ భాస్కర్, సంతోష్, వాసవి క్లబ్ సభ్యులచే బహుమతి ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు, సభ్యులు, ఏపీపీసి ఛైర్‌ఫర్సన్, ఉపాధ్యాయులు లక్ష్మీ, పావని, లావణ్య, రజిత, లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లి సిద్ధం రాకేష్ పటేల్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న సాయి రతన్ ముదిరాజ్ అంత్యక్రియల ఖర్చులకు ఎమ్మెస్సార్ యువసేన టీం తరపున రూ.10వేల ఆర్థిక సహాయం పంపించడం జరిగింది. ఎమ్మెస్సార్ యువసేన టీం యువసేన నాయకులు బుర్ర మహేష్, బుర్ర అశోక్, నాగవెల్లి విక్రమ్, టీం సభ్యులు పాల్గొన్నారు.



## రుణమాఫీ విషయంలో నోడల్ అధికారుల నియామకం

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

జిల్లాలో రుణమాఫీ కానీ రైతుల సమస్య పరిష్కారానికి మండల స్థాయిలో నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయభాస్కర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాలను మూడు దఫాలుగా మాఫీ చేయటం జరిగిందని, ఇందులో కొన్ని కారణాలతో రైతులకు రుణమాఫీ కానందున ప్రభుత్వం ఈ విషయంలో వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరిందని వెల్లడించారు. ఇందులో భాగంగా రైతు కుటుంబాల నిర్ధారణ కొరకు జిల్లాలో ఉన్న 36 బ్యాంకు బ్రాంచీలలో 4190 మంది రైతులు, వారి కుటుంబాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించటం కొరకు ఆయా గ్రామాల్లో షెడ్యూలు ప్రకారం వ్యవసాయ అధికారులు గ్రామాలను సందర్శిస్తారని, ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూపాలపల్లి మండలంకు సతీష్‌కుమార్ 7288894772, చిట్యాలకు శ్రీనివాసరెడ్డి 9110388920, టేకుమట్లకు సారయ్య 9490585578, రేగొండకు వాసుదేవరెడ్డి 7288894775, మొగుళ్లపల్లికి సురేందర్‌రెడ్డి 7288895776, ఘణపురంకు సరిత 9491470229, మహాదేవ్‌పూర్‌కు ధర్మేందర్ 9052400390, మల్హర్ మండలంకు సుధాకర్ 8019900361, మహాముత్తారంకు శివక్రిష్ణ 9381482448, పలిమెలకు పృధ్వీ 7288894161లను సంప్రదించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయభాస్కర్ కోరారు.

## రంగరంగ వైభవంగా శ్రీవారి పవిత్రోత్సవ కార్యక్రమాలు

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త



భూపాలపల్లి మంజూర్‌నగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రధమ వార్షికోత్సవ, పవిత్రోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా తిరుమల తిరుపతి దేవస్థాన అర్చక స్వామి శ్రీ పరశారం భవనారాయణచార్యుల బృందం నేతృత్వంలో జరుగుతున్నాయి. గురువారం స్వామి వారికి అమృతాభిషేకం, నవగ్రహకలశ స్థాపన, ఆవాహనం, తీర్ధప్రసాదగోష్టి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా గండ్ర భూపాల్‌రెడ్డి రూ. లక్ష, గార్లపాటి సురేందర్‌రెడ్డి రూ. 50116, అధిరత్‌రాంరెడ్డి రూ. 25000, బండారు ప్రగతి వెంకట్‌రెడ్డి రూ. 5000, బుర్ర రమేష్ రూ. 28000 మైక్ అనౌన్స్‌మెంట్ కొరకు, రూ. 20 వేలు స్వామి వస్త్రాల కోసం విరాళాలను సమర్పించారు.

## ఘనంగా ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త



జాతీయ క్రీడా దినోత్సవం, హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినంను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా అథ్లేటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. సింగరేణి హైస్కూల్, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు రన్నింగ్, త్రోబాల్ పోటీలను జిల్లా అథ్లేటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వైస్ ప్రసిడెంట్ పర్స శ్రీనివాస్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శరత్, నెహ్రూ, ఐశ్వర్య, కత్తెరశాల, శైలజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

బయ్యారం,ఆగస్టు29,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు మండలంలోని నామలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులకు ఏఎస్పి చెన్నయ్య ఆధ్వర్యంలో షీ టిం వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బయ్యారం సిఐ రవికుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్ గాని, వాట్సప్‌లో చాటింగ్ గాని చేయరాదన్నారు. ఫోన్‌కు వచ్చే ఎలాంటి లింకులను ప్రెస్ చేయవద్దని చేసిన సమయంలో డయల్ 100ను సంప్రదించాలన్నారు. మహిళలు



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టి సేఫ్ ఆప్‌ను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్‌మీడియాను ఉపయోగించే వారు వాటి పరిధిని తెలుసుకొని నడుచుకోవాలన్నారు. ఇంకా మానవ అక్రమ రవాణా, ఉమెన్ సెఫ్టి అండ్ సెక్యూరిటి, క్యూఆర్‌కోడ్ పిటిషన్, 1930, డయల్ 100, ఫోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలకు ఎలాంటి ఆపద వచ్చినా షీ టీమ్ వాట్సప్ నెంబర్లు 8712656935, 7901142009 నం సంప్రదించాలన్నారు. ఈ అవగాహన సదస్సులో బయ్యారం ఎస్సై తిరుపతి, షీ టిమ్ ఏఎస్సై ఆనందం, కళా జాగృతి బృందం సతీష్, తిరుపతి, జెడ్పిహెచ్‌ఎస్ హెడ్మాస్టర్ అశోక్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ ధనరాజ్, షీ టిం సిబ్బంది అరుణ, పార్వతి, భరోసా స్టాఫ్ సాహితి, ఏహెచ్‌టియు సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై జాగ్రత్తలు తీసుకోవాలి

మరిపెడ,ఆగస్టు29,ప్రభాతవార్త



సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని పురుషోత్తమాయ గూడెం, ఇటుకలగడ్డతండా, మున్సిపల్ పరిధిలో ఎస్టి బాలుర వసతిగృహం, కూన్యతండాలో ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్యశిభిరాల్లో 150మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షించి మందులు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఈగలు, దోమల ఆవాసాలు పెరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన నీరు త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే తినాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, హెల్త్ ప్రొవిడర్లు సాయిశ్రీ, అఖిల, సిరి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, ఆచార్యులు, లక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ మిషన్ కాంటా ద్వారా బియ్యం పంపిణీ చేయాలి

మరిపెడ,ఆగస్టు29,ప్రభాతవార్త

రేషన్‌డీలర్లకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ నుండి బయోమెట్రిక్ మిషన్ కాంటాల ద్వారా పంపిణీ చేయాలని మరిపెడ రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు అనంతగిరి వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలకేంద్రంలో స్థానిక తహశీల్దారు దొడ్డారపు సైదులుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఎస్ పాయింట్‌ల నుండి డీలర్లకు బమోమెట్రిక్ మిషన్ కాంటా ద్వారా వేయకుండా లారీల నుండి వచ్చిన బియ్యాన్ని వెయింగ్ మిషన్ లేకుండా వెయడంతో ఒక్కొ బస్తాకు సుమారు రెండు నుండి నాలుగు కేజిల బియ్యం తక్కువగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పున పరిశీలన చేసి కాంటాల ద్వారా మాత్రమే బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల రేషన్ డీలర్లు కిషన్, నర్సింహరావు, రామన్న, మల్లయ్య, శ్రీను, ఉపేందర్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలి

### -తొర్రూరు డిఎస్పి సురేష్

మరిపెడ,ఆగస్టు29,ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్మించే గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తొర్రూరు డిఎస్పి సురేష్ అన్నారు. గురువారం స్థానిక సిఐ రాజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో మండపాల నిర్వహకులకు ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో డిఎస్పి మాట్లాడుతూ ఇరుకైనా ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయవద్దని, మండపాల వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24గంటలు అందుబాటులో ఉండాలని వారి పేర్లను మండపంవద్ద ఉన్నపుస్తకంలో నమోదు చేయాలన్నారు. మండపాలలో ఎలాంటి మండే పదార్థాలు, టపాసులు ఉంచరాదని, నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డిజెలకు అనుమతి లేదని మండపాల వద్ద ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం యొక్క యజమాని అనుమతి, విద్యుత్‌శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సతీష్, సంతోష్, చిన్నగూడూరు ఎస్సై ఝూన్సీ, సీరోలు ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కురవి,ఆగస్టు29,ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్ సహకారంతో మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను గురువారం మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేద ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. దీని ద్వారా ప్రజలు అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోకుండా సహాయపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవిర మోహన్‌రావు, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, తుకారాంనాయక్, వీరన్న, బాదె వీరభద్రం, ధైద భద్రయ్య, సుధాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలను నియంత్రించాలి

కురవి,ఆగస్టు29,ప్రభాతవార్త

నిత్యవసర ధరలను నియంత్రించడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సామాన్యుడికి బారంగా మరిన పెరిగిన ధరలను వెంటనే నియంత్రించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు నిత్యవసర సరుకుల ధరలను నియంత్రిస్తామని ప్రగల్భాలు పలికిన బిజెపి ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చి సామాన్యులపై పెనుభారం మోపుతుందన్నారు. గతంలో లేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా నిమ్మకునిరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ధరలను నియంత్రచకపోతే సెప్టెంబర్ 2న సిపిఐ ఆధ్వర్యంలో పలు జిల్లా కార్యాలయాలను ముట్టడిస్తామని ఈ ముట్టడిలో పార్టీనాయకలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లు సుధాకర్‌రెడ్డి, కరణం రాజన్న, సమ్మయ్య, రమేష్, వెంకన్న, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు29,ప్రభాతవార్త



ప్రైవేటీకరణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సోమయ్య అన్నారు. గురువారం స్థానిక నున్ననారాయణ నగర్‌లో రజాక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దనాలు అమలుచేయకపోగా ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని లేనియెడల రాబోయే కాలంలో బిజెపికి ప్రజలే తగిన బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సమ్మెట రాజమౌళి, ప్రమీల, ఉపేంద్ర, కళావతి, రహెన, శ్రీనివాస్, మధు, కృష్ణ, చారి, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల మహిళా సంఘం 7వ మహాసభలను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు29,ప్రభాతవార్త




ఈ నెల 31న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే బహిరంగ సభను, సెప్టెంబర్ 1,2తేదీల్లో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని పివోడబ్ల్యూ నాయకురాలు సామ రజిత పిలుపునిచ్చారు. గురువారం సంబందిత గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉన్న పితృస్వామ్య అధిపత్యానికి, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు నేటి ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. స్త్రీ,పురుష అంతరాలు లేని సమాజం నిర్మాణం కోసం పిఓడబ్ల్యూ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల సహాయ కార్యదర్శి మునిత, ఉపాధ్యక్షురాలు కల్పన, కళ్యాని, విజయ, సంధ్య, కవిత, ఉపేంద్ర, ఉమ, శోభ, శ్రీలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లైవ్ ఫిష్ షాపు ప్రారంభం

కురవి,ఆగస్టు29,ప్రభాతవార్త

మండలకేంద్రంలో గజ్జెల వీరన్న, గండమాల అశోక్‌లకు చెందిన అపర్ణ లైవ్‌ఫిష్‌ను గురువారం మాజీ జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. మండలకేంద్రంలో అన్ని రకాల లైవ్‌ఫిష్‌లు మండలకేంద్రానికి చెందిన ప్రజలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లు సుధాకర్‌రెడ్డి, నూతక్కి నర్సింహరావు, నూతక్కి సాంబశివరావు, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, ధైద భద్రయ్య, నారాయణ రాజేందర్, అవిరె మోహన్‌రావు, బెడద వీరన్న, వెంకన్న, లచ్చయ్య, సత్యనారాయణ, రవి, జర్నలిస్టులు చిత్తనూరి శ్రీనివాస్, గుంటి సురేష్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు భాష దినోత్సవం

నెల్లికుదురు,ఆగష్టు 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తెలుగుబాష దినోత్సవంతోపాటు జాతీయ క్రీడా దినోత్సవంను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ...కార్యక్రమంలో బాగంగా తెలుగు కవి గిడుగు వెంకటరాంమూర్తి,హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళ్ళుర్పించామని,అనంతరం కళాశాల తెలుగు అద్యాపకులు దూపటి శ్రీనివాస్,కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ సుధాకర్‌ను శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహణ అధికారి మర్సకట్ల అనీల్ అద్యాపకులు ప్రకాష్‌బాబు, కవిరాజు, నాగేశ్వర్‌రావు,వెంకటేశ్వర్లు,రామ్మూర్తి,కె బాబు,డి యాకన్న,సుభాష్‌లతోపాటు అద్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.




దంతాలపల్లిలో....

దంతాలపల్లి : మండల కేంద్రానికి చెందన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ ఆధ్వర్యంలో తెలుగు బాష దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవ ంను నిర్వహించారు. గురువారం తెలుగు కవి గిడుగు వెంకట రాంమూర్తి,హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళ్ళర్పి ంచారు. ఈ కార్యక్రమంలో చిల్ల రామకృష్ణ,మార్త శ్రీనివాస్,ఏనుగంటి వెంకన్న,పస్తం సాయికుమార్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సిపిఎం రద్దు,పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

నెల్లికుదురు, ఆగష్టు 29, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో బాగంగా సిపిఎంను రద్దు చేసి,పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ అన్ని సంఘాలతో కలిసి సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు.గురువారం డిటిఎఫ్ సభ్యత్వ నమోదును పురష్కరించుకుని మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ఉపాద్యాయులకు బదిలీలు, పదోన్నతలు ఇవ్వడంపై ప్రభుత్వంను హర్షిస్తున్నామని,పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు యాదగిరి,మండల అధ్యక్షులు రాజు, వెంకన్న, రాజశేఖర్,రమేష్,సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

నెల్లికుదురు,ఆగష్టు 29, ప్రభాతవార్త



సిఎం సహాయనిధి పథకం పేదలకు వరంలాంటిదని జిల్లా కాంగ్రేస్‌పార్టీ ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ ఆదేశాల మేరకు మండలంలోని రత్తిరాంతండాకు చెందిన గుగులోతు వెంకన్నకు సింఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.35వేల చెక్కులను వారి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం

పెద్దవంగర, ఆగష్టు 29, ప్రభాతవార్త




మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బూత్‌లేవల్‌లో బిజేపి పార్టీ 2024సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజవంతం చేస,అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేద్దామని బిజేపి పార్టీ జనగామ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ పిలుపునిచ్చారు,గురువారం మండల అధ్యక్షులు బొమ్మెరబోయిన సుధాకర్ అధ్యక్షతన మండల కేంద్రంలో బిజేపి సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ.....నరేంద్రమోడీ ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,ప్రజలకు తెలియచేస్తు బిజేపి పార్టీకి ప్రజల మద్దతు ఉన్నందున అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసి చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షులు రంగు రాము,పాలకూర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్,బిజేవైం మండల అధ్యక్షులు మెరుగు సందీప్ కుమార్,నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ముఖేష్, రాము, రహీం, ఆనంద్, అన్వేష్, ప్రసాద్, యాకన్న,వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

చిన్నగూడూరు,ఆగష్టు29,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఆకేరు వాగు నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది. కొన్ని ట్రాక్టర్‌ల యజమానులు మాత్రమే అనుమతులు తీసుకొని అనుమతి లేని ట్రాక్టర్‌లను కూడా అందులోనే నడిపిస్తున్నారు. మండల అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, అనుమతులు లేని ట్రాక్టర్‌లను అధికారులు అడ్డుకోకపోవడంలో ఆంతర్యం ఎంటని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాదారులపై కొరడా ఝులిపిస్తుంటే మండల అధికారులు మాత్రం తమకెమి పట్టనట్టు వ్యవహరించడంలో మతలాబు ఎంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ ఇసుక వ్యాపారాలను అడ్డుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## షరతుల్లేకుండా రుణమాఫి అమలు చేయాలి

కురవి,ఆగష్టు29,ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫిని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్‌లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా సాదించే వరకు రైతాంగం ఐక్యమత్యంగా ఉద్యమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15నాటికి రాష్ట్రంలోని రైతులందరికి రుణమాఫి అమలు చేస్తామన్న మాట అసంపూర్తిగా అమలు చేసిందన్నారు. కేవలం 40శాతం మందికి మాత్రమే మాఫి జరిగిందని 60శాతం మంది రైతులకు రుణమాఫి అమలు కాలేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రుణాలు తీసుకున్న రైతులందరికి ఎలాంటి షరతుల్లేకుండా మాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగం ఉప్పలయ్య, కట్ల కృష్ణయ్య, మల్లయ్య, మల్సూర్, నర్సింహరావు, సుభద్ర, అనసూర్య, బాలు, బాలాజి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**- ఏసీపీ కొండం పార్థసారథి**

జనగామ టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త :



ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని ఏసీపీ కొండం పార్థసారథి కోరారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో గురువారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశంను సీఐ పి.దేవేందర్‌రెడ్డి, ఎస్ఐలు భరత్‌కుమార్, చెన్నకేశవులు, మాచర్ల శ్వేత లతో కలిసి ఏసీపీ కొండం పార్థసారథి నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం లేకుండా పండుగను అందరూ సోదరభావంతో సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వద్దని, ప్రజలకు తమస్థాయిలో అవగాహన కల్పించాలని శాంతి కమిటీ సభ్యులకు విజ్ఞప్తిచేశారు. ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే పనులు చేయవద్దని, పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలైన ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్‌మీడియా ప్లాట్‌ఫారంలో అభ్యంతకరమైన పోస్ట్ షేర్ చేయబడితే వెంటనే సంబంధిత వ్యక్తి గురించి జనగామ పోలీసులకు గానీ, డయల్ 100కు కాల్‌చేసి చెప్పాలని, వచ్చే వదంతులపై గట్టి నిఘా ఉంచడంతోపాటు సంఘ వ్యతిరేకులు, అశాంతిని వ్యాప్తిచేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. సున్నితమైన ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని జనగామ సీఐ దేవేందర్‌రెడ్డిని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు పవన్‌శర్మ, అనిల్‌కుమార్, చెంచారపు బుచ్చిరెడ్డి, మేడె శ్రీను, పాండు, జమాల్‌షరీఫ్, సమద్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ డబ్బులు చెల్లించాలి : సిపిఎం

నెల్లికుదురు, ఆగష్టు 29, ప్రభాతవార్త



అర్హులైన రైతులకు రుణమాఫీ ఐన రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రుణమాఫీ ఐన రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి స్ధానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోడిచింతల రాజుకు,ఎస్‌బిఐ మేనేజర్ శ్రీనివాస్‌కు వేర్వేరుగా వినతి పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....రాష్ట్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్దాయిలో ఏలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని, రూ.2లక్షల పైబడిన రైతులకు కూడ తాత్సర్యం చేయకుండా వెంటనే అమలు చేయాలన్నారు.వానాకాలం రైతు భరోసా ఇంతవరకు ఇవ్వకపోవడంతో రైతులు పంటపెట్టుబడికి అప్పులు చేయకతప్పడం లేదన్నారు.రైతు భరోసా రాక,రుణమాఫీ కాక అనేకమంది రైతులు ఇబ్బందులు పడ్తున్నారన్నారు.జిఒ నెంబర్ 567ను వెంటనే రద్దుచేయాలన్నారు.రుణమాఫీ రైతుల జాబితాలను మండలంలోని అయా గ్రామపంచాతీల్లో ప్రధర్శించి తేదిల ప్రకారం బ్యాంక్‌కు రైతులు వచ్చేవిదంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఇసంపెల్లి సైదులు,బాబుగౌడ్,తోట నర్సయ్య, బిక్షపతి, మంగ్యా,పుల్లయ్య,ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

చిన్నగూడూరు,ఆగష్టు29,ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన చిత్తారి సోమన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అతని స్నేహితులు 1990-91బ్యాచ్‌కు చెందిన వారు రూ.50వేలను గురువారం మిత్రుని కుటుంబానికి అందజేశారు. వారితో పాటు ఇతర సన్నిహితులు కూడా ఆర్థికంగా చేయూతనందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమతో కలసి చదువుకున్న మిత్రుడు సోమన్న ఈరోజు మా మద్య లేకపోవడం బాధాకరం అన్నారు. వారి కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు మౌనం పాటించారు.

## విద్యార్థులకు ఆటలపోటీలు

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*



జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా మండలంలోని అయోధ్యాపురం జెడ్పీహైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా భారత హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్‌ఎం షాహిద్‌అలీ, పిఇటి భిక్షపతి, ఉపాధ్యాయులు చంద్రమౌళి, జగదీశ్వర్, రమాదేవి, శ్రీనివాస్, వెంకటయ్య, రాణి, జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి, అయోధ్యాపురం ఉన్నత పాఠశాలల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, సాహిత్య పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు చిమ్మపూడి ఫౌండేషన్ ద్వారా సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఫారూక్, షాహిద్‌ఆలీలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి



చెందిన విషాద సంఘటన మండలంలోని పడమటితండా శివారు భగ్యాతండాలో గురువారం జరిగింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన సుమన్, వెన్నెలకు ముగ్గురు సంతానం కాగా గురువారం వారు వ్యవసాయపనులకు వెళ్లిన సమయంలో చిన్న కూతురు పుష్ప(3) ఆడుకుంటూ వెళ్లి ఇంటి ఆవరణలో ఉన్న నీటి తొట్టెలో పడింది. ఇది ఎవరు గమనించకపోవడంతో బాలిక మృతి చెందింది. చిన్నారి మృతితో తల్లిదండ్రుల రోదన మిన్నంటింది. మాజీ ఎంపిపి రమేష్‌నాయక్‌తో పాటు పలువురు బాలిక తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం ఎస్సీ కాలనీకి చెందిన వడ్లకొండ రాములు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను అక్కడి యంగ్ ఇండియా సేవా సమితి ప్రతినిధులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, కృష్ణ, వేణుకుమార్, రాజుపటేల్, వి వెంకటేశ్వర్లు, యాకయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలి

*కేసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త*



కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు కోరారు. మండలంలోని కలవల మాడల్ స్కూల్‌లో గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వింటూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. అపరిచిత వ్యక్తులు, ఆకతాయిలు ఎదురై వేధింపులకు పాల్పడితే డయల్ 100ను ఉపయోగించుకోవాలన్నారు. బాలికలు షీటీమ్ సహకారం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా సంస్థల్లో క్రీడా దినోత్సవం

*కేసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త*



కేసముద్రంలోని డిగ్రీ కళాశాలలో, విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ క్రీడాదినోత్సవంతో పాటు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈమేరకు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కవి గిడుగు రామ్మూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని జరుపుకున్నారు. ఆయా రంగాలలో వారు అందించిన సేవలను కోనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు సోమ ప్రవీణ్, చంద్రప్రకాష్, సంతోష్‌రెడ్డి, మైసయ్య, సునీల్, మున్నీ, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాలలో క్రీడాదినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్రాంనర్సయ్య, లింగమూర్తి, నాగమణి, రోజారాణి, శ్రీనివాస్, సుధాకర్, సుజాత, అఫ్జల్, ఉమాశంకర్ పాల్గొన్నారు.




## ఓటరు మెర్జింగ్ ప్రక్రియ నూరు శాతం పూర్తి చేస్తాం..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం వార్డులో ఉండే విధంగా చేపట్టిన(ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాబితా రూపకల్పన, పోలీంగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, ఫిర్యాదలు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో 11మండలాల పరిధిలో 248గ్రామ పంచాయతీల పరిధిలో 2092వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డుల వారిగా కుటుంబ సభ్యులు ఓట్లన్నీ ఒకే పోలీంగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాబితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టిఈ పోల్ సాఫ్టవేర్ నందు ఓటరు జాబితా మెర్జింగ్ జరుగుతున్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50శాతం వరకు ఓటరు జాబితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిన 50శాతం రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 60 వార్డుల వారీగేఆ ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈజాబితాపై సెప్టెంబర్ 7నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, ఆర్డీఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి..

### కలెక్టర్ రాహూల్ శర్మ

### -సంక్షేమ వసతి గృహాల్లో సోలార్, ఆర్ఓప్లాంట్ ఏర్పాటు చేయాలి -మంచినీటి సరఫరాపై నివేదికలు ఇవ్వాలి..

### -విద్యుత్ సౌకర్యం లేని పాఠశాలల జాబితా ఇవ్వాలి..

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు బెడ్లు ఇచ్చేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని మండల ప్రత్యేకాధికారులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు తనికీ చేయాలని, భోజన, అల్పాహారం నాణ్యత పరిశీలనకు విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు, వసతి గృహాల్లో సోలార్, ఆర్‌క్షప్లాంట్ ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మహిళా శక్తి తదితర అంశాలపై పంచాయతీ రాజ్, విద్యా, డిర్డీఏ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ, టిజిఈ డబ్ల్యూఐడిసి, ఆర్‌డబ్ల్యుఎస్, డిపియం, ఏపిఎంలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, జడ్పీ సిఆఓ విజయలక్ష్మీ, డిఈఓ రాజేందర్, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాలుగైదు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి

### మూడు దశల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

**మహబూబాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త**

రాబోయే నాలుగైదు నెలల్లో స్థానికసంస్థల ఎన్నికలు పూర్తిచేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య ఎన్నికల కమిషనర్ పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందు మూడు దశల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. జిల్లాల ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరుపాలన్నారు. స్థానికసంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకొని ఉంటాయని ఎలాంటి పిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంతవాతారణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషిచేయాలన్నారు. ఓటరుజాబిత రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలు తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరుజాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21న తుదిజాబితా వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం లేకుండా ప్రతి దశలోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఉన్న ఓటరు జబాబితాను గ్రామపంచాయతీల వారిగా రూపొందించుకోవాలని అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా గల్లంతు కాకూడదని అన్నారు. ఎంపిడివోలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650దాటితో అధనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటుహక్కు ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే చోట ఉండేలా ఓటరు జాబితా నిశితంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అలసత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్‌బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, రాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండలస్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, జెడ్పిసిఈవో నర్మద, ఆర్డీవోలు, జిల్లా పంచాయతీ అధికారి, డివిజన్ పంచాయతీ అధికారి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఆర్ హాస్పిటల్లో దారుణం

మొదటి పేజీ తరువాయి

చనిపోయిన విషయం కూడా డాక్టర్లు తమకు చెప్పకుండా ఠాగూర్ మూవీ సీన్ క్రియేట్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం కోసం వెళ్తే ప్రాణాలు పోయాయని రోధిస్తున్నాటువంటి మృతుని కుటుంబ సభ్యులు ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ డాక్టర్లు, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే చనిపోయాడని రోధిస్తున్న మృతుని కుటుంబ సభ్యులు ముందుగా గొడవలు అవతాయని పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసకున్న హాస్పిటల్ యాజమాన్యం ఉన్నతాధికారులు ఇటువంటి హాస్పిటల్‌పై ఓ నజరానా వేసినట్లయితే ముందు ముందుగా ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉంటాయని బాధితులు ఆరోపిస్తున్నారు.



## ఆలయం ప్రార్థనకే కాదు.. కలిసి ఉండేందుకు దోహదపడుతుంది

### వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని టూరిజంగా తీర్చిదిద్దేందుకు కృషి - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :**
గుడి అనేది ప్రార్థనకే కాదని అందరం కలిసి మెలిసి ఉండడానికి దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం జనగామ మండలంలోని ఓబులకేశ్వాపూర్ గ్రామంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బోనాలు, కోలాటాలు, కళాకారులు, డప్పుదరువుల నడుమ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించగా ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామికి అభిషేకాలతో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆలయంలో పూలమొక్కను నాటారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని మినీ సమావేశ మందిరంలో గ్రామ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామాన్ని పర్యటించడం ఇదే మొదటిసారి కావడం, ఈ గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ గ్రామం వారు కాబట్టి ఆయన గ్రామానికి చేసిన సేవలు అభివృద్ధి తనకెంతో నచ్చిందన్నారు. ఇక్కడకు వచ్చే ముందు ఇది చాలా చిన్న ఆలయం అనిపించింది. కానీ మొత్తం చూశాక ఇది చాలా పెద్ద మందిరమని పేర్కొన్నారు. గుడి అనేది ప్రార్థనకే కాదని అందరం కలిసి మెలసి ఉండటానికి దోహదపడుతుందన్నారు. అలాగే దేవాలయం అనేది మన సంస్కృతి, జీవన విధానాన్ని మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని టూరిజం ఆలయంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామన్నారు. తాను మొట్ట మొదటిసారిగా తెలంగాణలోని గ్రామాన్ని సందర్శించి పర్యటించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు చాలా మంచి మనసు కలిగిన వారు అని కొనియాడారు. వారి ప్రవర్తన సాదర స్వాగత విధానం చాలా ప్రత్యేకమని తెలియచేశారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ మన గ్రామానికి రావడం చాలా ఆనందకరమని తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలి

### పిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

### ఎఫ్ఐఆర్‌ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలి

### జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. గురువారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ ప్రక్కన ఉన్న సబ్సిడరి కాంటిన్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ బాధిత వ్యక్తుల నుండి పిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు ఇవ్వాలని, ఎఫ్ఐఆర్‌ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలన్నారు. నేర పరిశోధనలో ఇన్వెస్టిగేషన్ అధికారి సాక్ష్యాదారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌజ్ అధికారికి తెలియపరుచాలని అన్నారు. పిర్యాదు దారులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలన్నారు. స్టేషన్ ఆవరణలో నమోదైన, నమోదు కాబడని వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది బాధ్యతతో కూడుకున్నదని క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై దీపిక, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల, మహదేవ్‌పూర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్, వెంకటాపుర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్, మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## ఉప్పరపల్లి పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహూకరణ

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



రోటరీ క్లబ్ ఆఫ్ అంకుర వరంగల్ వారిచే మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 14000 విలువ కలిగిన కెంట్ వాటర్ ఫిల్టర్‌ను అందించారు. ఈ మేరకు క్లబ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇద్దెతుల్లాఅలీ చేతుల మీదుగా అందించారు. జక్కుల సుభాష్ సెక్రటరీ, పుల్లూరు శ్రీధర్ ట్రెజరర్‌లను శాలువాతో సత్కరించారు. పాఠశాల పిల్లల చురుకుదనము చూసి అవసరమైన సామాగ్రిని పాఠశాలకు అందిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మంచాల రమేష్ తిథి భోజనం సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ భోజనము స్వీట్లు అతని అమ్మ పేరు మీద అందించడం జరిగింది. కాగా ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు భూక్యా హరి అలాగే పోదన్నతి పొందిన అనిత, అలాగే కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా పాఠశాల హెడ్‌మాస్టర్ పరిపాటి సుధాకర్‌రెడ్డి, ముఖ్య అతిథులుగా మండల పీఆర్‌టియు ప్రెసిడెంట్ పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, జడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ శశిధర్, బాలాజీరావు, కోనాపురం హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేషన, వేధ ప్రకాష్, ఓం ప్రకాష్, సంధ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలను పాటించని నల్లబెల్లి కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తీరు నిరసిస్తూ బిజెపి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్యాంక్ ముందు కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల పత్రాలతో రైతులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి జిల్లా కార్యదర్శి తడక అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రక్రియ విషయంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా అనగా మహిళా సంఘం, ఇతర కార్పొరేషన్, వ్యక్తిగత రుణాలకు సంబంధం లేకుండా రుణమాఫీ ప్రక్రియ చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి, వరంగల్ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేసినప్పటికీ... ఆదేశాలు సైతం పాటించకుండా రైతు రుణమాఫీ ప్రక్రియ విషయంలో నల్లబెల్లి కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ వ్యక్తిగత రుణాలను కడితేనే రుణమాఫీ ప్రక్రియ చేపడతామని చెప్పడంతో చాలా మంది రైతులు వారి సమస్య ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో జిల్లా కలెక్టర్ విషయంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన

జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :

ఇంజనీరింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 3న సికింద్రాబాద్ డీఆర్ఎం కార్యాలయం ముందు చేపట్టే ట్రాక్ మెన్ యుద్ధభేరి మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం యాదాద్రి జిల్లా ఆలేరు బ్రాంచ్ సౌత్‌సెంట్రల్‌రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి డి.యెలేందర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ దగ్గర బాణాపురం వద్ద రైల్వేట్రాక్ పక్కన ఎస్‌సీఆర్ఎంయు జెండాలు, బ్యానర్ పట్టుకొని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆలేరు బ్రాంచ్ ట్రెజరర్, జనగామ రైల్వేస్టేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో ప్రపంచ తెలుగు బాషా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలుగు బాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళర్పించారు. పాఠశాలను విద్యార్థులు తెలుగు బాషపై చార్టులను ప్రదర్శించారు. తెలుగు బాష గొప్పదనాన్ని వివరించారు. హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు అలుగోజు వీరాచారి, చేరాలు, వెంకటేశ్వర్లు, గీత సృజన, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకల్లో భాగంగా త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాసమితి ఇందు జ్ఞానవేదిక వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని జల్లి గ్రామంలో వేదిక నిర్వహించి కొలువు తీర్చారు. అలాగే స్వామికి ప్రతీ రోజు జ్ఞాన రిత్యా నిత్య పూజలు భగవద్గీత శ్లోక పారాయణం చేసి 4వ రోజు గురువారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక- వరంగల్ కమిటీ అధ్యక్షుడు సభ్యులు ఓంప్రకాష్, ఆచారి మాజీ ఎంపిపి, జక్కా అశోక్, బాబుగౌడ్, కిరణ్‌చారి, హనుమయ్య, కోమటి వెంకటేశ్వర్లు, సతీష్, భాస్కర్, సుధాకర్, వెంకటరెడ్డి, వీరస్వామి, రాజు, భిక్షపతి, రఫీ, శ్రీను, రమేష్, రామ చంద్రు, పద్మ, త్రైతశ్రీఅక్షయ, శశిరేఖ, రోహిణి, పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వారికి భారీ జరిమానా

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా విధించినట్లు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అడ్డ బాటతండాకు చెందిన భూక్యా రాజు అనే వ్యక్తి గతంలో నాటుసారా తయారీ దారులకు బెల్లం సరఫరా చేస్తూ పట్టుబడ్డాడన్నారు. అతన్ని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అయినా తన ప్రవర్తన మారకుండా మళ్లీ నాటుసారా తయారీదారులకు నల్లబెల్లాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి తీసుకొని వచ్చి సరఫరా చేస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నేరానికి పాల్పడినందున చెన్నారావుపేట తహసీల్దార్ ఆదేశాల మేరకు నిందితునిగా 70000 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని సిఐ తెలిపారు.

## ఝాన్సీరెడ్డికి ఘనస్వాగతం

దేవరుప్పుల, ఆగస్టు 29 ప్రభాతవార్త :

విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పుష్పగుచ్చం అందచేసి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల నాయకులు తోటకూరి పాండు, ఇనుమల నాగరాజు, దావెర అనిల్‌కుమార్, రెడ్డిరాజుల రమేష్, యాకన్న, గనుపాక ప్రదీప్, సాత్విక్, అశోక్, వెంకన్న, పులిగిల్ల సోమనర్సయ్య, ఎల్లయ్య, నీలారపు చిన్నవెంకన్న, వట్టిపల్లి దశరథ పాల్గొన్నారు.

## దూర ప్రాంతాలకు చికెన్ సెంటర్లను తరలించాలి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ రోడ్డుకు ఉన్న చికెన్ సెంటర్‌లను తొలగించాలని డిమాండ్ చేస్తూ అర్బన్ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు శోభన్ బాబు మాట్లాడుతూ. చికెన్ సెంటర్‌లకు కూరగాయల మార్కెట్‌లో స్థలం కేటాయించినప్పటికీ ఇక్కడి నుండి ఖాళీ చేయక ఇక్కడే ఉంటూ వారికి ఆనుకొని ఉన్న ఇతర వ్యాపారస్తులకు తీవ్ర నష్టం చేస్తున్నారని, గృహ సముదాయాలకు వ్యాపార సముదాయాలు తీవ్ర నష్టం చేకూరుతుందని, వర్షాకాలం వచ్చిందంటే అంబేద్కర్ బొమ్మ నుండి కృష్ణకాలనీ వరకు సైడ్ లేక వర్షపు నీరంతా దుకాణాల ముందు చేరి చికెన్ సెంటర్ నుండి వచ్చే వ్యర్థాలతో విపరీతమైన వాసన రావడం మూలాన ఆప్రాంతంలో ఎలాంటి ఇతర వ్యాపారాలు జరుగుతలేవని, పరిశుభ్రత పాటించకుండా చికెన్ సెంటర్ యాజమానులు మాంసహారాలను విక్రయిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. కమిషనర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో క్యాతరాజు సతీష్, గోపరాజు రాజు, రమేష్, లక్ష్మీ, కుమార్‌తో పాటు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాద్‌రావు అన్నారు. గురువారం టీఎస్‌యూటీఎఫ్ నల్లబెల్లి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంగాపురం, నందిగామ, నల్లబెల్లి, రుద్రగూడెం, కేజీబీవీ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కేజీబీవీ సీఆర్‌టిలకు రెగ్యూలరైజేషన్ చేయాలని అలాగే బేసిక్‌పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చందాతో కూడుకున్న పెన్షన్ పథకాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపే కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి అన్నాదేవి, జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రాజిరెడ్డి, కత్తి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

పాలకుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

రాబోయే గణేష్ ఉత్సవాల దృష్ట్యా వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్‌స్టేషన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ, ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. మండపాలకు పోలీసు, ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా మైకోసెట్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజికమాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలోస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు విత్తన శుద్ధి చేసి విత్తితే నాణ్యమైన దిగుబడులు

దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త

రైతులు విత్తన శుద్ధి చేసి విత్తితే నాణ్యమైన దిగుబడులు వస్తాయని ఉద్యానవన శాఖాధికారి అల్లగొండ జ్యోతి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో గురువారం బొప్పాయి, పామాయిల్, కూరగాయ, పసుపు, కూరగాయల తోటలను పరిశీలించారు. రైతులు ఎత్తుమళ్ల మీద విత్తితే దుంప కుల్లును అరికట్టవచ్చన్నారు. బొప్పాయి తోట సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. పంటలపై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మల్చింగ్‌తో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. చీడపీడలు దరిచేరవన్నారు.